అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వారి తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని వయస్సులకు 60 సంవత్సరములుగా పేరొందినది!

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 260 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 23-12-1955 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

హైదరాబాద్ రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగుల వివరాల సేకరణ

సమితిలో జపాన్ సభ్యత్వ ప్రతిపాదన

పశ్చిమరాజ్య ప్రయత్న వైఫల్యం

న్యూయార్కు, డిసెం 21

ఔటర్ మంగోలియా ప్రవేశ లేకుండా జపానును సమితిలోకి తీసుకు రావటానికి పశ్చిమ దేశాలు ఇవ్వాళ ఇంకో ప్రయత్నం చేసి విఫలమైనాయి

భద్రతామండలి నేడు సమావేశమైనప్పుడు బ్రిటిష్ ప్రతినిధి జపాను సమితిలో స్థానానికి సర్వయోగ్యతలు కలిగి వున్నదనీ, కనక ఆ దేశాన్ని చేర్చుకోవాలనీ ఒక తీర్మానం ప్రతిపాదించారు

సోవియట్ ప్రతినిధి వెంటనే లేచి తీర్మానంలో జపాను తక్కను ఔటర్ మంగోలియాను కూడా చేర్చాలని సవరణ ఉపపాదించారు

రెండు గంటలసేపు చర్చ జరిగిన తర్వాత సవరణపై వోటు తీసుకోగా ఒక్క రష్యా మాత్రమే వోటుచేసింది మిగతా పదిదేశాలూ ఓటు చేయలేదు మండలి ఒక తీర్మానం చేయాలంటే కనీసం 7 వోట్లు అనుకూలంగా పడాలి అందుచేత సవరణ వీగిపోయింది

కాని అసలు తీర్మానాన్ని వోటుకు పెడితే సోవియట్ రష్యా వీటో చేస్తుం దేమోనని వుద్దేశంతో బ్రిటిష్ ప్రతినిధి వోటిటగును వాయిదా వేయగోరారు

రష్యా ఇంకా ఆలోచించిన మీదట తీర్మానాన్ని బలపరచగలదనీ, కనీసం దానిని సాగదిస్తారనీ ఆశిస్తున్నామనీ అందుకే వాయిదా కోరుతున్నామనీ ఆయన అన్నారు ఇప్పుడు రష్యా, జపానుకు ఔటర్ మంగోలియాను తోడిందు గోరటంతో ఎవరి వుద్దేశం ఏమిటో స్పష్టమైందనీ, కనీసం ఆత్మవిశ్వాసమైనా తమకు కలిగిందనీ బ్రిటిష్ ప్రతినిధి అన్నారు ఈ తీర్మానంపై వీటో వుపయోగించబోమని సోవియట్ ప్రతినిధి హామీ ఇచ్చేవరకూ ఈ తీర్మానం ఇట్లా వుండటమే మేలనీ, సోవియట్ ప్రభుత్వం ఈ విషయాన్ని తిరిగి ఎత్తుకోనటానికి సిద్ధంగావున్నదని వివరంగా త్వరలో తెలియగలదని ఆశిస్తున్నామనికూడా ఆయన అన్నారు

అమెరికాప్రతినిధి జపాను దరఖాస్తును వీటో చేయాలని రష్యా విశ్వసించుకోవటం శోచనీయమనీ, ఆదేశం ఆ వైఖరి అవలంబించింది కనక ఈ తీర్మానం ఇట్లా వుండటమే మేలని తాముకూడా భావిస్తున్నారనీ, జపాను లేకుండా సమితి సంపూర్ణం కాదనే దాన్ని ఇది నిరంతరం జ్ఞప్తికితెస్తూ వుండగలదనీ ఆయనన్నారు

ఈ వ్యవహారం అంతా పరిశీలించిన జపాన్ పరిశీలకుడు శ్రీ తోషిన్ జాన్ సే సమావేశానంతరం పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ నేటి పరిణామాలు తమకు ప్రోత్సాహం కలిగించాయన్నారు ఇట్లా చేస్తామని తమకు ముందే చెప్పారనీ, ఇందువల్ల తనస్థితిని పునరాలోచించుకొనే అవకాశం రష్యాకు లభించిందనీ ఆయనన్నారు

గుడినిమింగే సాధువులు!

మహేశ్వరాలయంలో పెద్దచోరి

ఇందూరు, డిసెంబరు 21: హోల్కారు రాజవంశానికి చెందిన మహేశ్వర ఆలయంలో, డిసెంబరు 16 వ తేదీన 8 బంగారు కడ్డీలు, ఒక ఉయ్యాల కొన్ని పూజావస్తువులు, యిద్దరు సాధువులు దొంగిలించారనే, అనుమానంపై, మధ్యభారత పోలీసులు, ఆ సాధువులకోసం గాలిస్తున్నారు

ఆ సాధువులు కనిపిస్తే పట్టుకోండి అని దేశంలో అన్ని పోలీసుస్టేషనులకు, వైర్లెస్ ద్వారా మధ్యభారత పోలీసులు వర్తమానం పంపారు

పోయిన మూడుబంగారు కడ్డీల విలువ రు 150/- చేలు ఉంటుందని, అని ఉయ్యాలకట్టే కడ్డీలని, వాలుగింటిలో ఒకటి దొంగలు వదిలి పెట్టిపోయారని, ఒక పోలీసు అధికారి చెప్పారు అపూర్వమైన ఒక కంఠంగూడా పోయిందట దాని ఖరీదు లక్షరూపాయ లుంటుందట అలాంటికంఠాలు నేపాల్ భారత దేశాలలో, మూడుమాత్రమే ఉన్నవని, నేపాల్ లోని పశుపతినాథ ఆలయంలో ఒకటి, కాశీ విశ్వేశ్వరుని ఆలయంలో ఒకటి, శంకేశ్వరనగర్ లో శంకరాచార్య ఆది పీఠంలో ఒకటి ఉన్నవట

సత్వర విశాలాంధ్ర నిర్మాణం దృష్ట్యా కేంద్రప్రభుత్వ ఆదేశం

శాఖాధిపతులకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు: కొద్ది సర్వీస్ కలవారిని ఖాయం చేయరాదని నిర్ణయం

(ఆంధ్ర పత్రిక విశేష రి)

హైదరాబాదు, డిసెంబరు 20 త్వరలో జరుగనున్న రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ దృష్ట్యానూ, విశాలాంధ్ర దృష్ట్యానూ ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన భోగట్టా అంతా సేకరించమని కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వానికి ఆదేశమిచ్చినట్లూ, ఆప్రకారం భోగట్టా అంతా ప్రభుత్వం సేకరిస్తున్నట్లు తెలియవచ్చినది

తమ తమ కార్యాలయాలలో గల ఉద్యోగులనుగురించిన వివరాలన్నీ తెలుపమని శాఖాధిపతులందరినీ రాష్ట్రప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది ఉద్యోగుల పేర్లు, సర్వీసు కాలం, ఉద్యోగాలనుంచి విరమించేకాలం, వారు మాటలాడే భాషను, వారోదాలనుగూర్చిన వివరాలు వీరు సేకరించవలసి వుంటుంది ఈ సందర్భంలో, గత సంవత్సరం, సెప్టెంబరు మాసాంతం నాటికి ఒక సంవత్సరం సర్వీసు లేనివారిని ఖాయం చేయకూడదని కూడా ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలియవచ్చినది

డలెస్ ప్రకటనపై ఢిల్లీ తాఖీదు

పంపినట్లు ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 22 అమెరికా, పోర్చుగల్ విదేశాంగ మంత్రులు 'దూరప్రాచ్యం'లోని పోర్చుగీసు రాష్ట్రాలనుగురించి ఇటీవల చేసిన సమష్టి ప్రకటనపై ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి ఒక తాఖీదు పంపిందని ప్రధానమంత్రి రాజ్యసభలో తెలియచేశారు

ఆ ప్రకటనను ప్రభుత్వం చూసిందా, చూస్తే అందులో వుదహరించిన 'దూరప్రాచ్యం'లోని పోర్చుగీసు రాష్ట్రాలు' అనే వాటిల్లో గోవాకూడా వున్నదేమో అడిగి తెలుసుకొన్నదా అని శ్రీ నెహ్రూ ధాటిగా అడిగారు

ప్రభుత్వం ఆ ప్రకటనను చూసిందనీ, గోవాకూడా వాటిల్లో చేరినట్టు స్పష్టంగా తెలుపబడిందనీ శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు

ఈ విషయంలో ఏమైనా చర్య తీసుకోదలిచిందా అని అడగగా, అమెరికా ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాశామని చెప్పారు

రాష్ట్రీయతత్వాలకు నెహ్రూ సూచించిన విరుగుడు

సలహా సంఘాల ఏర్పాటు విషయమై ప్రభుత్వ పరిశీలన

ఢిల్లీ, డిశంబరు 21 కొన్ని కొన్ని రాష్ట్రాలను కలిపి ప్రాంతీయ బృందాలుగాచేసి, సలహామండలుల సహాయంతో వాటిమధ్య సహకారభావం పెంపొందించి, ఆర్థికాభివృద్ధికి దోహదం చేయాలని శ్రీ నెహ్రూ 'వ్యక్తిగతంగా' చేసిన సూచనను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నది

దేశీయాంగశాఖ ఈ సూచనపై అభిప్రాయాలు తెలియజేయవలసినదిగా న్యాయశాఖను అర్థించారు.

స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్, శ్రీ నెహ్రూ—ఇద్దరూ ఇలాటి ఏర్పాటు మంచిదని చాలాకాలంక్రిందటే అనుకున్నారట ఇలాటి రాష్ట్రీయందాలను ఏర్పాటుచేస్తే సమరసంగా ఆర్థికాభివృద్ధి జరగటమే గాక, నదీ లోయ ప్రాజెక్టుల వినియోగంపైన రాష్ట్రాలకు రాష్ట్రాలకూ మధ్య పోటీలు సమసిపోయి, అనేక ఇతర పరిపాలనా విషయాలలో కూడా (వాణిజ్యపు పన్నులు వగైరా) సహకారం సయోధ్యత మెరుగుతాయని శ్రీ నెహ్రూ ఆశిస్తున్నారు

(రాష్ట్రాల విషయమై శ్రీ నెహ్రూ లోక్‌సభలో చేసిన ఉపన్యాస సారాన్ని నిన్న ప్రకటించాము పూర్తిపాఠం 2 వ పుటలో ప్రకటిస్తున్నాము)

16 రాజ్యాలకు సమితి సభ్యత్వం

నెహ్రూ కృషి ఫలితమేనని రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, డిసెం 22 ప్రతి యొక్క స్వతంత్రదేశానికి విశ్వరాజ్య సమితిలో సభ్యత్వం ఉండడం వాంఛనీయమని ప్రధానమంత్రి నెహ్రూ, యీ మధ్య, సోవియట్ ప్రధాన మంత్రి ఢిల్లీలో ఉన్నప్పుడు ఆయనకు నచ్చ జెప్పారని విదేశాంగశాఖ ఉపమంత్రి అనిల్ కుమార్ చందా ఇవాళ రాజ్యసభలో తెలియజేశారు

స్టాలిన్ శాంతి బహుమానాలు

మాస్కో, డిసెంబరు 21 ఈ సంవత్సరం స్టాలిన్ శాంతి బహుమానాలు పొందినవారిలో పూర్వ జర్మన్ ఛాన్సెలర్ ఒకరు, పూర్వ మెక్సికో అధ్యక్షుడు ఒకరు, ఒక జపాన్ చిత్రకారుడు, ఒక క్రైస్తవ మతాచార్యుడు కూడా ఉన్నారు

భోపాల్‌లో సన్యత్ - సెన్సస్

భోపాల్, డిసెంబరు 21: కమ్యూనిస్టుయేతర వాయకురాలు సన్యత్ - సెన్ పతి ఇవాళ విమానంలో ఇక్కడికివచ్చారు విమానాశ్రయం నుంచి తిన్నగా 45 మైళ్లలో ఉన్న సాంచి వెళ్లారు.

అమెరికా విమాన ప్రమాదం: 17 మంది మృతి

జాక్సన్‌విల్ (ఫ్లారిడా), డిశంబరు 21 మియామీనుంచి న్యూయార్కు పోతున్న అమెరికన్ కాన్వాలేషన్ విమానం ఒకటి ఇక్కడ విమానాశ్రయంవద్ద ఇవాళ మధ్యమే కూలిపోయింది. విమానంలోని 12 మంది ప్రయాణీకులతో సహా మొత్తం 17 మంది మరణించారు

నల్లజాతుల పాలిటి ఆప్త మిత్రుడు నెహ్రూ

ఆఫ్రికన్ల గౌరవ భావం

గోల్డ్‌కోస్టులోని హైకమిషనర్ వివరణ

హైదరాబాదు, డిశం 21: నైగీరియా, గోల్డుకోస్టులలో భారత హైకమిషనర్, రామేశ్వరీరావు యివాళ ఇక్కడ మాట్లాడుతూ, పశ్చిమ రాజ్యాలంటే, ఆఫ్రికన్‌లకు విశ్వాసం పోయిందని, ఏవిధమైన మతలబులు, ఉద్దేశ్యాలు లేకుండా, భారతదేశం సహాయము చేస్తే, పుచ్చుకోనడానికి ఎదురు చూస్తున్నారని చెప్పారు

నెహ్రూ అంటే, వారికి యింతో గౌరవాదరా లున్నవని, "నెహ్రూ మన నల్లజాతిమిత్రుడు, మాతరపున మాట్లాడేమనిషి" అని ఆఫ్రికన్లు అంటూ ఉంటారని, రామేశ్వరీరావు చెప్పారు.

"ఆఫ్రికన్లు చాలా తెలివిగలవాళ్లు, కష్టపడి పనిచేసేవాళ్లు. తమకేదో ఉద్ధరిస్తుందని, మనకీప్రసాదిస్తుందని క్రైస్తవ మతం స్వీకరించారు అది కేవలం భ్రమ అని తెలిసిపోయింది ఐతే, క్రైస్తవ మతం ఒక్కటేలు మాత్రం చేసింది. ఆటవిక జాతిగా జీవించేవాళ్లను, ఆస్థితి తప్పించి, ఒక సంఘంగా తయారు చేయగలిగింది ఇది క్రైస్తవ మతం వారికి చేసినమేలు" అని ఆయనన్నారు.

గోల్డుకోస్టు విషయం ప్రస్తావించి, "ఇప్పుడది స్వాతంత్ర్య ప్రాంగణంలో ఉన్నది 1957 లో స్వాతంత్ర్యం పొందుతుంది నైగీరియాకు కూడా త్వరలోనే స్వాతంత్ర్యం లభిస్తుందని ఆశిస్తున్నారు ఈ రెండు దేశాలకు స్వాతంత్ర్యం యివ్వడం తమకే లాభదాయకమని బ్రిటిష్‌వారు గ్రహించారు. అందుకనే స్వాతంత్ర్యం యివ్వడానికి నిశ్చయించుకొన్నారు" అని ఆయన తెలియజేశారు

ఒకప్రశ్నకు సమాధానమిస్తూ, ఆఫ్రికాలో కమ్యూనిజం వ్యాప్తిచెందే ప్రమాదమేమీ లేదన్నారు "ఆఫ్రికా అంధకారంలోవున్న ఖండం కాదు. వెలుగులోకి వస్తున్నఖండమే. అది 21వ శతాబ్దపు ఖండం" అని ఆయన అన్నారు

రెండు కర్ణాటక రాష్ట్రాల ఆందోళన

పొల్గొనవద్దని కాంగ్రెస్ వారికి తాఖీదు

బెంగుళూరు, డిసెం 21. సంయుక్త కర్ణాటక రాష్ట్రంలో చేర్చకుండా, మైసూరును ప్రత్యేక రాష్ట్రంగా ఉంచాలని కోరడానికి,త్వరలో మండ్యలో ఒక సభ జరుగనున్నది. ఆ సభలో పాల్గొనడంగాని, లేదా ప్రత్యేక మైసూరు రాష్ట్రంకోసం జరిగే ఆందోళనలో పాల్గొనడంగాని కూడదని అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ద్వారా, కాంగ్రెసువారికి ఒక తాఖీదు పంపారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చెన్నయ్యగారు, ఒక పత్రికా ప్రకటనచేస్తూ, కాంగ్రెసువారు, రాష్ట్రాల పునర్నిర్మాణం విషయంలో, ఆందోళన పద్ధతి అవలంబించరాదని ఈ విషయంలో, ఇతర పార్టీలతో చేతులు కలపరాదని కాంగ్రెసు కార్యవర్గం పదే పదే యిస్తున్న సూచన విషయం మైసూరు కాంగ్రెసువారి దృష్టికి తెచ్చారు

'ప్రచ్ఛన్న యుద్ధంలోకి మనల్ని దించుతున్నారు'

గోవా నాయకుని విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 21 గోవా పోర్చుగల్‌లో అంతర్భాగమే నంటూ డలెస్, కూడా చేసిన ప్రకటనతో, మన దేశాన్ని ప్రచ్ఛన్నయుద్ధంలో దించుతున్నారు కాబట్టి, ఆప్రకారమే గోవా జాతీయ సమరంకూడా రూపొందాలని గోవా జాతీయనాయకుడు పీటర్ ఆల్వారెజ్ నేడిక్కడ అన్నారు

శ్రీ ఆల్వారెజ్ ఇక్కడ అమెరికన్ రాయబారి మెర్మన్‌కూపర్‌ను కలుసుకొని డలెస్-కూపర్ ప్రకటనను విశదీకరించవలసిందని కోరారు

ప్రస్తుతం విశదీకరించలేరనీ, త్వరలో ఈ విషయమై అమెరికన్ విదేశాంగ శాఖ వద్దనుంచి సమాచారం రావచ్చునని శ్రీ కూపర్ శ్రీ ఆల్వారెజ్‌తో చెప్పారట

బొంబాయి, డిశంబరు 21 క్రిందజి సెప్టెంబరులో గోవా, డయ్యూ, డామన్‌తో భారత సరిహద్దులను మూసివేసిన తరువాత, అనుమతిపత్రాలు లేకుండా 1500 మంది పోర్చుగీసు వలసలనుంచి భారత ప్రాంతాలలోకి వచ్చివేశారని ఇక్కడి గోవా జాతీయవాదులు తెలుపుతున్నారు ఇదికూడా తెలిసినంతవరకే, కాని ఇంకా ఎక్కువమంగే వచ్చి ఉంటారని అంచనా వేశారు

ఉభయప్రాంతాలమధ్య రాకపోకలు నిషిద్ధ, మైనప్పటికీ, పోర్చుగీసు పాలిత ప్రాంతాలలో ఆర్థికంగా దుస్థితి ఏర్పడివుండువల్ల 800 మందిని ఇక్కడ స్థావరం ఏర్పరుచుకోనిచ్చారు వీరిలో చాలమంది సెప్టెంబరు నెలలో సముద్రంమీదుగా వచ్చి వీరు రాణాజిల్లాలో (బొంబాయి రాష్ట్రం) దిగారు

పోగా మిగిలినవారిలో కొందరిని ప్రాసిక్యూట్ చేసి శిక్ష విధించారు 100 మందిని తిరిగి పోర్చుగీసు వలసలకు పంపివేశారు

వీరిని తిరిగి పంపడం భారత ప్రభుత్వానికి ఇష్టం లేకపోయినా, అనధికారంగా వలస రావడానికి ప్రభుత్వం అంగీకరించదు దీనివల్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నష్టం వాటిల్లుతుంది

పోర్చుగీస్ పోలీసు స్టేషన్లో బాంబుప్రేలుడు

సవంత్ వాడి, డిసెంబరు 21 దొడామార్గ్ సరిహద్దువద్ద ఒక పోర్చుగీస్ పోలీసు స్టేషనులో రెండు బాంబులు ప్రేలాయని ఇక్కడి అజాద్ గోమంతక దళానికి సమాచారం చేరింది

జాతీయవాదులు దాడిచేస్తున్నారని భయపడి అక్కడి పోర్చుగీస్ పోలీసులు గంటసేపు ఆకాశంలోకి తుపాకులు పేలుస్తునే ఉన్నారట

బలిహారుల స్మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 21 డిసెంబరు 31 వ తేదీ గోవా బలిహారుల స్మృతి దినంగా పరిగణించాలని గోవా జాతీయకాంగ్రెసు, గోవా విమోచన సమితులు నిర్ణయించినట్లు శ్రీ పీటర్ ఆల్వారెజ్ తెలియపరుస్తున్నారు

అణుశక్తివృద్ధికి సహకారం

బ్రిటన్ భారతదేశాల ఒడంబడిక

న్యూఢిల్లీ, డిసెంబరు 22 అణుశక్తి శాంతియుత కార్యక్రమాలలో పరస్పర సహకార సహాయాల కోసం బ్రిటిష్ అణుశక్తి సంస్థ, భారత అణుశక్తి శాఖల మధ్య ఒప్పందం నడిరింది.

ట్రాంబే (బొంబాయి) ఈతకొలనుపై పెలకొల్పుతున్న రియాక్టర్‌కి అవసరమైన యురేనియం బ్రిటిష్ సంస్థ సరఫరా చేస్తుంది భారతదేశంలో పెద్ద రియాక్టర్ నిర్మాణానికి ఏర్పాట్లు కూడా ఈ ఒప్పందంలో ఉన్నాయి

వ్యవసాయంలో యంత్ర సహాయం ముఖ్యమే

అయితే, మానవుడు వాటికి బానిస కారాదని నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 21 ప్రధాన మంత్రి నెహ్రూ సోవియట్ రష్యాలో పర్యటించి నప్పుడు వారికి అక్కడి వారు వ్యవసాయ పనులకు ఉపయోగించే రకరకాల యంత్ర పరికరాలను బహూకరించి వున్నారు వాటిని ఇవ్వాళే ఇక్కడి సోవియట్ రాయబారి ప్రధానికి అందచేశారు

ఈ సందర్భంలో లాంఛనంగా జరిగిన సభలో ప్రధాని మనదేశం ఇప్పుడు వ్యవసాయ పద్ధతులను అభివృద్ధి చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నదనీ, యంత్రాలు, ఆధునిక పద్ధతులు వ్యవసాయోత్పత్తిని అధికం చేయటానికి చాలా తోడ్పడతాయనీ, అయితే మనం మనిషి మరకు దాసుడు అయిపోకుండా జాగ్రత్తపడాలనీ అన్నారు వీటిని పంపినందుకు సోవియట్ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు

పొలాలు దున్నేందుకు, విత్తులు చల్లేందుకు, కోతలు కోసేందుకు ఆ దేశంలో వుపయోగించే యంత్ర పరికరాలు శ్రీ నెహ్రూకు బహూకరింపబడ్డాయి

ఉజ్బెకిస్తాన్ కళాకారులు డిశంబరు 19 నాడు ఢిల్లీలో నాట్య సంగీత ప్రదర్శన మిచ్చారు శ్రీ నెహ్రూవారికి పుష్పగుచ్ఛాలు బహూకరించారు

సిరియాపై ఇజ్రేల్ దాడి

సమితి సైన్యాధికారి నిరసన

న్యూయార్కు, డిసెంబరు 21 పాలస్తీనా యుద్ధ విరమణ సంధి సరిగా అమలు జరిగేటు చూడడానికి సమితి తరఫున ప్రధానాధికారిగా ఉన్న మేజర్ జనరల్ ఇ ఎల్ ఎం బర్న్స్ యీ నెల 11,12, తేదీలలో సిరియాపై ఇజ్రాయిల్ దాడి చేయడాన్ని ఖండిస్తూ భద్రతా మండలికి నివేదిక పంపారు

గైబీరియా సరస్సువద్ద సిరియా ప్రాంతంపై ఇజ్రేలు నవ్యాలు డ్రాం 11,12, తేదీల చేసినదాని బుద్ధిపూర్వకంగా యుద్ధ విరమణ సంధిని ఉల్లంఘించడమేనన్నారు

'స్త్రీ సుధ'



సంస్కృతి పేరుచెప్పి చుట్టూ గోడలు నిర్మించుకోవద్దు

భాషా రాష్ట్రవాదులకు శ్రీ నెహ్రూ హితవు

'అల్పసంఖ్యాకుల హక్కులను మన్నిస్తే సమస్యలే లేవు'

"ఇందులో ఒక శౌర్యం ఉంది నేనిప్పుడు వాపసు, అగడడానికి ప్రయత్నిస్తే అది పైకి రావడానికి ప్రయత్నిస్తుంది అణిచివేస్తే కొద్దీ తిరిగిపోతూ ఉంటుంది. ఇది ప్రతివారూ ఎరిగినదే భాష అనే పరిధి అనేకులకు ఉద్రేకాలు పుట్టకొస్తాయి భాష అంటే ప్రేమ ఉండటం సహజం కానీ ఈ ఉద్రేకులు, తిమంతే ఉద్రేకం అనేకుల వాడికి కూడా ఉంటుందని గ్రహించరు అదీ అసలు సమస్య పరాజయానికి దగులుతే కొన్ని బాటంతటవాటే సర్దుబాటు అవుతాయి అంతేగాని గురుముఖి తిప్పుకోవడా అని నేను చెప్పగలను అన్నింటిని అభివృద్ధి చేయవలసినదే కానీ బాటికి సమాధిక్షేత్రులు ఇచ్చే పోటీ గనుక కూడా గమనార్హమే సహజశక్తి మనం అడ్డుపడటం ఎందుకూ? ఒక భాష వారు ఇంకొక భాషను కించపరచక ప్రయత్నించటం కూడదనిపని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను భావంలో ముడిపెట్టటం అనవసరం"

"మనకు భారతదేశం ముఖ్యం అనే విశాల దృక్పథంతో మనం వ్యవహరిస్తున్నాము యావత్తు దేశంలో సంరాజ్యాంగాన్ని రచించుకున్నాము ఒక రాష్ట్రపు పరిధుల్లకు ఇవతల ఉన్నా, అవతల ఉన్నా, ఎక్కడ ఉన్నా, అతిదేనిచ్చిన వ్యక్తిలో అతడు కృషిచేయడానికి మనకు ఉన్నాడు, అతని హక్కులకు లోపం రాదు ఈదృష్టితో ఈ సమస్యను ఆలోచించాలి, దూరదృష్టి కలిగి ఒక్కొక్కప్పుడు ఈ దృక్పథం గోచరించటంలేదు.

అల్పసంఖ్యాకుల రక్షణ ముఖ్యం

"అయితే పరిపాలకులు ఇవతలవా అవతలవా ఎవరు జరుగుతున్నదీ అనేది విచారణీయాంశం కొన్ని ప్రాంతాల్లో రెండు భాషలవారు, కొన్ని ప్రాంతాలలో బహుభాషలవారు, ఉండక తప్పదు. అల్పసంఖ్యాకులు ప్రతిరాష్ట్రంలోనూ ఉండక తప్పదు వారి నీతి ముఖ్య విచారణీయాంశం అది పరిష్కారం సమస్యకంటే ముఖ్యమైనది వారి సమస్యలను తీర్చటానికి పరిధులనిర్దేశాన్ని కార్యక్రమాన్ని తయారుచేయగలగితే - ఇక సమస్యలే లేవు! ఉండటానికి అక్కరమూ లేదు"

"నేను రాష్ట్రగతిక పోలాలాగే మాట్లాడుతున్నానని ముందే చెప్పినప్పుడు ప్రభుత్వంలో పక్షపాతంగా నేను ఈ విషయాన్ని, ఇందులో సత్యాలు మాట్లాడుతుండగా, నిక్కచ్చిగా ఎదో చెప్పివేయడం కుదరదు. ఎవరి భాషలు వారు చెప్పుకుంటున్నట్లే నా భాషలు నేను చెప్తున్నాను"

ఫజులాలీ సంఘాన్ని విమర్శించటం తప్పు

"కొన్ని పత్రికలు, కొందరు వ్యక్తులు ఫజులాలీ సంఘపక్షులు నిజాయితీని శంకించుతున్నారు చాలా కోపగించుకుంటున్నారు అది చాలా చెడు పద్ధతి ఈ సంఘంలో నుంచి అరిచినా వ్యక్తులను నియమించాం వారు చాలా శ్రమపడి, అవసరమైన వివరాలు సేకరించి, వారికి ఉచితమైన తోచిన సిఫార్సులు చేశారు ఆ సిఫార్సులు కొందరికి నచ్చకపోవచ్చు కానీ వారి నిజాయితీని శంకించటం హర్షణీయంకాదు"

"ఈ సభలోని ప్రతిసభ్యునికీ తన నియోజకవర్గానికే ప్రాధాన్యం వహించడం కొనుక్కుంటా, ఇంకా అనేక భాగ్యాలు ఉన్నాయి ప్రతిసభ్యుడూ భారతసమాజానికే ప్రతినిధి (హర్షధ్వనులు) భారతదేశం అంటే ఒక్కొక్కరూ ప్రాణిస్థానం వహించే చిన్న భూఖండం మాత్రమే కాదని మరిచే పోకూడదు ఎలా చూస్తాం?"

విచ్ఛిన్నవాదులు

కొందరు విచ్ఛిన్నవాదులున్నారు వారిని ఎదుర్కొనవలసిన అవసరం. నేను ఈ విచ్ఛిన్నవాదులనే పదాన్ని ఏదో చారిత్రాంతంతో వాడడం లేదు ఈ విచ్ఛిన్నవాదులకు తమ స్థానిక సమస్యలే ప్రధానం కేంద్రసమస్యలు అప్రధానం పరిగా ఆలోచిస్తే స్థానిక సమస్యలూ కేంద్ర సమస్యలూ కుళ్లిపోతుంటే ఉండవు కానీ వీరికి వీరి "గ్రామం" తప్ప ఇతర ప్రపంచం కనపడదు; చూడదు వీరికి విశ్వమన్న కాన్సెప్టే గొప్పదని ఒక దమ్మకం; ఇక దేశాన్ని మరిచేపోతారు నిజమే. ప్రతి రాష్ట్రమూ గొప్పదే. కానీ యావద్దేశ శ్రేయస్సునూ విస్మరించకూడదు."

ఈ భారత చైతన్య స్రవంతి

"మాకు మనదేశం అంటే తరగని మమకారం కలిగింది. అనేక విశేషాలు కూడా పర్యటించాను. మన ఆలోచనలు ఒక జాతిగా పరిమితమై ఉండకూడదు. అంతర్జాతీయంగా ఆలోచించగలగాలి మనకు తప్పటంలేదు, అవసరమవుతున్నదీ. బహుశా ఈ దృక్పథం, అన్ని సమస్యలనూ జాతి విజ్ఞానరూపంలో కనుపింప చేస్తుందేమో అని నా భావం భారతదేశం అంతటా పర్యటిస్తూ ఉంటాను భారతజాతి అనే చైతన్య స్రవంతిని చూస్తే ఉప్పొంగిపోతూఉంటాను మాకు అయిదుమైన అనేక విషయాలను కూడా చూస్తూ ఉంటాను కాని మన మహా భారత చైతన్య స్రవంతి, ఏదో పూర్వ నిర్దేశమైన, కర్మానుసారంగా అనుకుంటాం, పద్ధతిలో గమ్యస్థానానికి పోతున్నది"

"కాస్త దూరంగా ఉండి చూస్తే భారతజాతి గమనంలో పొందు స్పష్టంగా గోచరిస్తుంది దూరంగా ఉండి చూసేవారికి మనం మన సమస్యలను ఎంత చక్కగా ప్రశాంతంగా పరిష్కరించుకున్నామో అవగతమవుతుంది ప్రపంచంలో అనేకులు మన ప్రశాంతత ప్రగతిని చూస్తున్నారు మనకు ముందు ముందు పెద్దపెద్ద సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది అయితే ఇంతవరకూ వివిధ సమస్యలను పరిష్కరించు కొనడంలో అవలంబించిన పంథా దారినిబట్టే, మనభవిష్యత్తు సమస్యలను ఎలా పరిష్కరించుకోగలమో కూడా ఇతరులు గ్రహించుకుంటారు"

భాషా ప్రధానమైన రాష్ట్రాలు ఉంటాయి

"భారత దేశంలాంటి రాజ్యంలో ఎదో ఒక భాష ప్రధానంగా కల రాష్ట్రాలు ఉంటాయి తప్పదు ఉండనీయాలనిచ్చే అలా ఉండటం ప్రోత్సహించ తగినదే కానీ అందులో రెండు భాషల ప్రాంతాలూ ఉంటాయి ఆ భాషలవారు ప్రోత్సహించ వలసినదే ఎక్కువమంది మాట్లాడే భాష, తక్కువమంది మాట్లాడే భాషకు నిలువక నీడ లేకుండా చేయరాదు ఇది ముఖ్యమైతే, ఇక భాషాసమస్యే లేదు ఆర్థిక సమస్యలు వేరు వాటి సంగతి ఇతర సమస్యల సంగతి చూసుకోవచ్చు భాషతో సంస్కృతి సమస్యలు వేరే వేసుకొని ఉంటాయి అవి భాషా సమస్యల వంటివే వాటి పరిష్కారమూ అలాంటిదే. సంస్కృతి అంటేనే, మానవసమాజంలోనూ ఉండేదే, అధికంగా గ్రహించడం, చుట్టూ గోడలు కట్టుకోవడం కాదు. (హర్షధ్వానాలు) సాంస్కృతిక వృక్షంతో ఈ సమస్యనుచూస్తే, సంస్కృతికి ప్రోత్సాహం ఇవ్వడం అవసరం".

"ప్రపంచం అభివృద్ధిచెంది, మారిపోయి, ఏదో అసామాన్య పరివర్తనం సంభవిస్తే-సంభవించనీయండి. అయితే ఆ పరివర్తనాన్ని వెనక్కు నుండుకోనీనివేయాలని ప్రయత్నిస్తే, అది సామరస్యం కాదు, సంఘర్షణ పుట్టి సంస్కృతికి హానిని కలుగుతుంది"

బహుభాషారాష్ట్రాలు ఉపయోగకరం

"నా అభిప్రాయం ఇలా నడుస్తున్నది నాకు వ్యక్తిగతంగా ద్విభాషా రాష్ట్రాలూ, బహు భాషారాష్ట్రాలూ ఇష్టం. నాకు బహుభాషా ప్రాంతంలో నివసించడం ఇష్టం నా పిల్లలు అలాటి ప్రాంతంలో ఉండటం ఇష్టం ఎందుకంటే, అలాటిచోట, భారతదేశమంటేనూ, ప్రపంచం అంటేనూ బోధపడుతుంది. ఇక్కడి నా వ్యక్తిగతమైన ముచ్చట ఒకటి చెప్పుతాను మా అమ్మాయిని చదివించడం ఎలా అనే సమస్య వచ్చింది నేను చాలా చెడిపోయిన తండ్రిని. నా పిల్లలో ఎక్కువ ఏళ్లు గడిపిన చోటాయాను ఉత్తరప్రదేశ్ నుంచి అమెను పూనా పట్టణానికి పంపి, మహారాష్ట్ర, గుజరాతీలు చేర్చే పాఠశాలలో చేర్పించాను (హర్షధ్వానాలు). కర్నాట, తెలుగూ చెప్పుకుటుందని, లాంటివేకాకుండా పంపించాను నిజంగా నేను అనుకున్నట్లు జరిగిందో లేదో చెప్పలేనుగాని, నేనుమాత్రం అలా అనుకునే మనిషిని. అమెను తెలుగో తమిళమో మరేయాలనో చెప్పుకోవడమని బలవంతపెట్టకూడా పంపేశాను కాని జరిగినదేమిటంటే ఇన్ని ప్రాంతాలలో ఉండి చెప్పుకోవాలనే తగినంత పెద్దది కాదు" (నవ్వులు)

డా॥ మేఘనాథ్ సాహా : మూడు 90 మంది ఒక భాషను మించి చెప్పుకోవలసి లేదు

శ్రీ నెహ్రూ : ఆమాట నేను ఒప్పుకోను ఒకటికంటే ఎక్కువ భాషలు నేర్చుకోవడానికి సంఖ్య అత్యంతరంగా ఉంది మీకూ (డా॥ సాహా) కూడా వ్యాకరణాలు సిద్ధాంతాలూ కొంచెం కాబట్టి, శాస్త్రభాషలు వంటబట్టకపోవచ్చు కానీ ఢిల్లీ బజారుకుంటి ఒకదిని తీసుకొని వెళ్లి మరో భాషా ప్రాంతంలో పెట్టండి. మూడునెలల్లో ఆ భాషను పలికేస్తాడు"

శాస్త్రీయ వైఫల్యం!

"మనదేశపు కొత్త రాజ్యాలయాలలో జరుగుతున్న ఒకదానిని చెప్పుతాను. మనం ఉన్నతోద్యోగులకు ఆ విధిగా భాష రాదు వారిస్త్రీలుగానూ చెప్పుకోవలసి వస్తుంది నేను చాలా చెడిపోయిన తండ్రిని. నా పిల్లలో ఎక్కువ ఏళ్లు గడిపిన దేశమాయాను ఉత్తరప్రదేశ్ నుంచి అమెను పూనా పట్టణానికి పంపి, మహారాష్ట్ర, గుజరాతీలు చేర్చే పాఠశాలలో చేర్పించాను (హర్షధ్వానాలు). కర్నాట, తెలుగూ చెప్పుకుటుందని, లాంటివేకాకుండా పంపించాను నిజంగా నేను అనుకున్నట్లు జరిగిందో లేదో చెప్పలేనుగాని, నేనుమాత్రం అలా అనుకునే మనిషిని. అమెను తెలుగో తమిళమో మరేయాలనో చెప్పుకోవలసి వచ్చినప్పుడు కానీ జీవితకాలం ఇన్ని ప్రాంతాలలో ఉండి చెప్పుకోవాలనే తగినంత పెద్దది కాదు" (నవ్వులు)

డా॥ మేఘనాథ్ సాహా : మూడు 90 మంది ఒక భాషను మించి చెప్పుకోవలసి లేదు

శ్రీ నెహ్రూ : ఆమాట నేను ఒప్పుకోను ఒకటికంటే ఎక్కువ భాషలు నేర్చుకోవడానికి సంఖ్య అత్యంతరంగా ఉంది మీకూ (డా॥ సాహా) కూడా వ్యాకరణాలు సిద్ధాంతాలూ కొంచెం కాబట్టి, శాస్త్రభాషలు వంటబట్టకపోవచ్చు కానీ ఢిల్లీ బజారుకుంటి ఒకదిని తీసుకొని వెళ్లి మరో భాషా ప్రాంతంలో పెట్టండి. మూడునెలల్లో ఆ భాషను పలికేస్తాడు"

శాస్త్రీయ వైఫల్యం!

"మనదేశపు కొత్త రాజ్యాలయాలలో జరుగుతున్న ఒకదానిని చెప్పుతాను. మనం ఉన్నతోద్యోగులకు ఆ విధిగా భాష రాదు వారిస్త్రీలుగానూ చెప్పుకోవలసి వస్తుంది నేను చాలా చెడిపోయిన తండ్రిని. నా పిల్లలో ఎక్కువ ఏళ్లు గడిపిన దేశమాయాను ఉత్తరప్రదేశ్ నుంచి అమెను పూనా పట్టణానికి పంపి, మహారాష్ట్ర, గుజరాతీలు చేర్చే పాఠశాలలో చేర్పించాను (హర్షధ్వానాలు). కర్నాట, తెలుగూ చెప్పుకుటుందని, లాంటివేకాకుండా పంపించాను నిజంగా నేను అనుకున్నట్లు జరిగిందో లేదో చెప్పలేనుగాని, నేనుమాత్రం అలా అనుకునే మనిషిని. అమెను తెలుగో తమిళమో మరేయాలనో చెప్పుకోవలసి వచ్చినప్పుడు కానీ జీవితకాలం ఇన్ని ప్రాంతాలలో ఉండి చెప్పుకోవాలనే తగినంత పెద్దది కాదు" (నవ్వులు)

నిర్వివాద రక్షణలు

"ఫజులాలీ నివేదిక ముఖ్యం మీద ముఖ్య విషయం, చివరి అధ్యాయాలు, రక్షణలకు సంబంధించినవి ఆ రక్షణలు కాలుకా లేకా అనేది చేరేవిషయం కాలక్రమేణా మరికొన్ని కలుపుదామనుకానీ అరక్షణలను స్పష్టంగా రాజ్యాంగంలో చేర్చాలి వాటి పైన ఇక వాదోపవాదాలు ఉండరాదు అధిక సంఖ్యాకులభాష అధిక ప్రాబల్యం వహించాలనేభావం ఉండరాదు అల్పసంఖ్యాకులభాషకు ప్రాబల్యం అల్పం కారాదు బొంబాయిలో 14 భాషలు పోషించటానికి పాఠశాలలున్నాయి అవును అక్కడి అన్నిరకాల భాషలవారూ ఉంటున్నారు నేనొక సిద్ధాంతం చెప్పదలచుకున్నాను అల్పసంఖ్యాకులను-భాషా, కుల, మత—మన్నించడం అధిక సంఖ్యాకుల బాధ్యత నేను అందుకనే అల్పసంఖ్యాకుల విషయం ప్రముఖంగా చెప్తూ ఉంటాను"

పంచశీల మన సనాతన ధర్మం

"మన ప్రభుత్వ విధానం కూడ పంచశీలపై ఆధారమని చెప్పానా పంచశీల సిద్ధాంతం మాకు సహజమైనదని, మా సంప్రదాయమని, మా సంస్కృతికి ఆధారమని చెప్పాను ప్రస్తుతం ప్రపంచానికి అంతటికీ పంచశీల ధర్మం అవలంబించదగినదని చెప్పగలుగుతున్నాము అందువల్ల మనకు గౌరవం కలుగుతున్నది మన సంప్రదాయం పరిరక్షణ కావటంవల్ల, మన ఆలోచనలు సలహాలు కూడా పరిపక్వమవే అవుతున్నవి. పైగా మన దౌర్బల్యాలు మన మాటలకు భేదం లేకుండా తగు జాగ్రత్త వహిస్తున్నాము ఏ భేదము రాకుండా అంతా ఆదర్శవంతులుగా ఉండి గమనిస్తున్నామని చెప్పటంలేదు పాధ్యమైనంతే జాగ్రత్త పడుతున్నాము. చేరిలకు ఆదర్శాలకు తాంతరం పొదరనప్పుడే ఘర్షణలు పంథా విప్తాయి అందువల్ల ఆదర్శాలు నిత్యకృత్యాలకు గూడా అనువైనవిగా ఉండాలి మన స్వాతంత్ర్య సమరంలో అనుసరించిన పద్ధతి మన నిత్యజీవితంలో కూడా తోడ్పడేది. అందువల్ల వ్యక్తిగతంగానూ, జాతిగానూ కూడా తెలియకగలిగాము"

ప్రదర్శనలు-దౌర్జన్యాలు

"ప్రజాస్వామ్యంలో, పర్వలు సంప్రదింపులు జరిపి తీసుకొన్న నిర్ణయాలను, అవి ఇష్టంలేనివారుకూడా శిరసావహించడం ఉత్తమం ఆ నిర్ణయాలను ఎలా అమలు జరుపుతున్నారో అనేది, నిర్ణయాలు తీసుకొనడంకంటే, ముఖ్యం. లేకుంటే పెద్ద దుడ్డుకర్రలవారివో, లేక పెద్దబాంబులవారివో రాజ్యం అవుతుంది ప్రదర్శనలు జరుగుతాయి. తప్పలేదు కానీ వాటిలో దౌర్జన్యం పుట్టుకురావడం అక్రమం ఈ అక్రమానికి అగ్నిస్పర్శ దుష్ఫలితాలకు భేదంలేదు ఒక వ్యక్తిని అపహరించుకుపోతే, అది జాతి, వ్యక్తిగత విషయమవుతుంది కాని ఒక జాతిని అపహరించుకొనుపోవటం అనాచిత్యం. ఒక సమూహానికి సమూహాన్ని ప్రచారం చేయాదలపెట్టటం చాలా నీచపద్ధతి కాదు ఏ మతించారైనా సరే - దీని వల్ల సంఘం చెడిపోతుంది కాబట్టి ఈ రాజ్యాల సమస్యను ఎలాటి దుష్ప్రచారాలూ కలగని పద్ధతిలో ఆలోచించాలి. ఈ సమస్యపైన సరమ నిర్ణయం అంటూ కొద్దిగా కాని ఎప్పటికప్పుడు ఇది సమస్యపైన చర్చలు చేయటమూ తప్పకపోదు".

ప్రజల సౌహార్ద్రభావం చెడిపోరాదు

"ఏ ప్రాంతాన్ని ఎలా విభజించాలో అనేది ముఖ్యంకాదు. జనులకు పరిపాలనా సౌకర్యం కలగాలి. జనులంటే ముఖ్యం, ప్రజల సౌహార్ద్రభావం చెడిపోరాదు. వారు కలిసి మెలిసి పనిచేసుకునేటందుకు తగు వాతావరణం ఉండాలి"

"ఈ సమస్యలను అన్నింటినీ జనాభివృద్ధి దృష్ట్యా, అంటే పంచవర్షప్రణాళిక దృష్ట్యా, ఆలోచించాలి ఆర్థికాభివృద్ధికి లోపం కలిగించే పనిని చేయరాదు ద్విభాషీయ ప్రదేశాలను జిల్లాల వారీగానే తయారు చేస్తున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణను దృష్టిలో పెట్టుకొని అయినా ఉన్న పరిస్థితులను ఏర్పాటులను అన్నింటిని తిలక్రిందులు చేసే పద్ధతి కాకుండా చేసుకోవడానికి మూడు నాలుగేళ్లు వృథాచేయవలసి వస్తుంది ప్రజాళికకు అది పెదకెబ్బ"

రాష్ట్రాల బృందాలు

"రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణం చేసిన తర్వాతే, ఒక రాష్ట్రానికి ఇంకొక రాష్ట్రానికి సహకార సంబంధాలు ఏర్పడడానికి వీలుగా, జిల్లాల్లో రాష్ట్రాలు ప్రాంతాలు చేసి వాటి నిర్వహణకు సలహా సంఘాలు ఏర్పరచటం వాంఛనీయంగా ఉంటుందని నేను అనుకుంటున్నాను (హర్షధ్వానాలు) అసలు జిల్లాల్లో, భాషా ప్రాంతాలుగా కాక, ఇలా జాలు గైదు ప్రాంతాలుగా విభజించటం బాగుంటుందని మొదటినుంచీ నేను అనుకుంటూ ఉండేవాడిని కానీ అలాటి ఏర్పాటు అసాధ్యమయ్యే స్థితివరకూ రాష్ట్రాల వాదంలో మునిగిపోయినాము కానీ ఆ అవకాశానికి కొంతవరకైనా పూర్తి ఉన్న ఈ సలహాసంఘాలు ఉంటే రాష్ట్ర బృందాలకైనా ఏర్పాటుచేయవచ్చు జాలుగైదురాష్ట్రాలు కలసి ఇలా బృందాలుగా ఏర్పడవచ్చు"

సలహా సంఘాలు

"ముందు ఈ రాష్ట్ర బృందాలు సలహాసంఘాలను నియమించుకోవచ్చు సలహాసంఘంగానే ఉండనీయండి ఆర్థిక, పరిపాలన సమస్యలే విచారణ కోసం కేంద్రప్రభుత్వం కూడా సలహా సంఘంలో ఉండవచ్చు జిల్లాల్లో వీలు ప్రాంతాలు చేయవచ్చు"

శ్రీ కౌసల్ : ప్రాంతాలకి ఒక హైకోర్టూ ఉండవచ్చు

శ్రీ నెహ్రూ : అట్లాగూ చేయవచ్చు. ఒక గవర్నరుగా నేనుకొనడం సాధ్యం కానీ వీటన్నింటికంటే ఆర్థిక వ్యవస్థ అన్ని రాష్ట్రాలలోనూ సమంగా గూడా పొందే వృద్ధిచెందడం ముఖ్యం. పెద్ద పెద్ద బడీలూ ప్రాజెక్టులను నిర్మిస్తున్నాము ఇలా రాష్ట్ర బృందాలద్వారా వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెందుతూ సహకారభావాన్ని పెంపొందించుకొని, పరిధులు పెట్టి పెట్టే విభేదాలను నిర్మూలించుకొనగలుగుతాము. అప్పుడే రాష్ట్రబృందాలు, సలహా సంఘాల వాంఛనీయమైన అవసరమునకు ఉపకరణాలు అవుతాయి"

ఆయుర్వేద వైద్య మండలి

తాడిపత్రిసభ విజ్ఞప్తి

తాడిపత్రి, డిసెంబరు 20 : రాయలసీమలో ఆయుర్వేదవైద్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతోటే అయుర్వేద వైద్య (బోర్డు) మండలిని నెలకొల్పవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఈనెల 18 న తేదీన జరిగిన సభలోనే తాడిపత్రి ఆయుర్వేద అనుభవ సంఘం వైద్య మహానీయులే తీర్మానించారు. జార్జు సి ఆర్ సి. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు అనారోగ్యమనుకు మద్యనిషేధ చట్టంనుంచి మినహాయించ వలసిందిగా సురాకమిటీ వారు ప్రభుత్వాన్ని కోరారు. 10 సంవత్సరాలుగా, అంతకు మించిన అనుభవంగల ఆయుర్వేద వైద్యులందరినీ వైద్యులుగా గుర్తించి 'డిప్లమా' ధృవపత్రాలను ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

విశాలాంధ్ర ఆయుర్వేద వైద్య మహాసభలు

తెనాలి, డిసెంబరు 20 విశాలాంధ్ర ఆయుర్వేద వైద్య మహాసభలను జనవరి మూడవ వారంలో తెనాలిలో జరపాలని నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు యువజన శ్రీ శ్రీనివాసుల రామారావుగారు అధ్యక్షత్రుడుగా అభ్యర్థన సంఘాన్ని ఏర్పాటుచేశారు. ఆ అభ్యర్థన సంఘం ముగాలా నిలకడిలి: ఉపాధ్యాయులు-జార్జు పంపుశెట్టి కృష్ణమూర్తి, ఆయుర్వేదాచార్య నందిపాటి కోటేశ్వరశాస్త్రి, కొండపల్లి శేషయ్యశాస్త్రి, మంగళగిరి కామకోటేశ్వర శాస్త్రి గారలు; ప్రధాన కార్యదర్శి-జార్జిగారి గోపిశెట్టి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి; సహాయ కార్యదర్శులు - శ్రీనివాసులు శ్రీనివాసమూర్తి పుల్లయ్య, కొమ్మిశెట్టి వెంకటరాయుడుగారలు; మరికొందరు కార్యదర్శ సభ్యులు శేషాచారి ఆయుర్వేద వైద్యులందరినీ కలిసి ఆహ్వానించాలని కూడా తీర్మానించారు.

మంత్రుల పర్యటన

కర్నూలు, డిసెంబరు 23: ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు, కడప జిల్లాలో పర్యటనకు నిన్న బయలుదేరి వెళ్ళారు ఉపముఖ్యమంత్రి ఎన్ సంజీవరెడ్డిగారు యివాళ గుంటూరు వెళ్ళారు

ఆకాశవాణి

శనివారం డిసెంబరు 24

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6 55 ప్రభాత వికాసాలు 7 తెలుగు వా 7-15 వి వరి 8 ఆంగ్ల వా

మ॥ 1 వి వరి 1 30 ఎ వరి 1-40 హిందీ వా. 1 50 కేబుసు వా 4 వనితా వాణి పరిశీర వరిక్రమలలో గృహిణి బాధ్యత (ప్రసంగం) సి హెచ్ స్వరాజ్యమ్మ పారపాటు (కథానిక) రచన టి జి శ్యామలాదేవి

సా॥ 5 30 యూత్ కార్యక్రమం 6 ఉ ధి యు వ కు ల కు ప వి. 6 10 విరాము సంగీతం (రి) స్వామి డి ఆర్ పార్వతీకర్ - స్వరమండల రాగ - శంకరాభరణ - ఝాంపా 6-15 ప్రాంతీయ వా 6-25 హాస్య ప్రకటనలు 6 30 గ్రామ॥ కార్యక్రమం పద్మము (కృష్ణదేవరాయ) కార్యక్రమము ధిక్కరణ పోతిన (ప్రసంగం) 7 తెలుగు వా 7 15 గ్రామ॥ కార్యక్రమం ఎల్లలీయం (సంగీత నాటిక) రచన విద్వాన్ విశ్వం 7-80 క్రిస్టమస్ పాటలు 7 45 సంగీతోత్సవం - మద్రాసునుండి రిలే 9 ఆంగ్ల వా 9-15 ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు (ఆంగ్లమున ప్రసంగం) 9 30 ఆ॥ భా॥ సంగీత కార్యక్రమం శాస్త్రీయ సంగీతం (ఢిల్లీనుండి రిలే) 11 ప్రభాత సమాప్తి

మద్రాసు (ఎ)

ఉ॥ 6 50 స్వాగతం 6 55 కార్యక్రమ వివరణ 7 వాద్య సమ్మేళనం 7 15 తమిళ వా 7-30 పాలమాట్ సుందరం 8 వేణువు

మ॥ 1 మహిళా మండలి క్రిస్టమస్ టైం—విశేష కార్యక్రమము 1 30 (రి) 1 40 హిందీ వా 1 50 (రి) 3 తమిళ వా 3-15 వి వరి 3 15 ఎం ఎస్ మోహనాంబాల్ 3 45 గాన మంజరి (రి) 3 వి వరి

సా॥ 5-30 ఎస్ వేదవల్లి బయోలిన్ 6. సంగీతపాఠం (తిరుచి) 6 15 ప్రాంతీయ వా 6 25 సంగీతోత్సవం 7-15 తమిళ వా 7 30 వి వరి 9 ఎస్ రాజం 10 క్రిస్టమస్ సంగీతం-సెంట్ మరియా క్రైస్తవులకు వాద్య బృందం 10 30 ప్రభాత సమాప్తి

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 ఉదయగానము (రి) 7-30 బాలానందం 8 ఆంగ్ల వా

మ॥ 1 గీతమాలిక 1 30 ఆంగ్ల వా 1-40 (రి) 1-50 తెలుగు వా 2 వీణ 2 15 పిల్లలకు 3 సంగీతోత్సవం 4 పిల్లలకు (ఆం) క్రిస్టమస్ కార్యక్రమం 4 45 హాస్య సంగీతం

సా॥ 5 30 ఎ వరి 6 ఆంగ్ల వా 6-15 ప్రాంతీయ వా 6 25 లలిత గీతం. 6-30 గ్రామ॥ కార్యక్రమము. 7 తెలుగు వా 7-15 పిల్లలకోసం (సంగీత నాటిక) విద్వాన్ విశ్వం 7 30 సంగీతోత్సవం 9 ఆంగ్ల వా 9 15 క్రిస్టమస్ (ఆంగ్లమున ప్రసంగం) గౌ॥ అంతోనీ పడియేర్ (ఉదయ మండలం క్రైస్తవాచార్యులు) 9-30 ఆ॥ భా॥ సంగీత కార్యక్రమము 11 ప్రభాత సమాప్తి

హైదరాబాద్

ఉ॥ 6 50 సుప్రభాత. 6 55 కార్యక్రమ వివరణ 7 తెలుగు వా 7-15 ఎం ఎస్ రత్న 7 45 కన్నడ వా 8 ఆంగ్ల వా. 8 15 హిందీ వా 8 30 తుమ్రీ, దాద్రా. 8-45 భజన్, గీత్

మ॥ 12 80 కిర్తనాలు (రి) 12 50 మరాఠీ వా 1-0 వి తుంద్రి 1-30 వేణుగానం. 1 50 తెలుగు వా

సా॥ 5 30 వి విశ్వజాతం-గీతావళి 6 45 ఉపద్రష్ట కృష్ణమూర్తి - వయోలిన్ (త్యాగరాజ కృతులు) 6 కన్నడ మరాఠీ కార్యక్రమం 6 30 భావగీతం (రి) 6 40 స్థానిక ప్రకటనలు 6 45 గ్రామసీమ గీతావళి-వి విశ్వజాతం. 7 తెలుగు వా 7-15 గ్రామసీమ-సామాన్య వ్యాధులు, వాటి నివారణ; వైద్యాయిడ్ (డాక్టర్ ప్రసంగం) వివరణ (వరుసగా). 7 45 తుమ్రీ, భజన్ 8 ఆంగ్లమున ప్రసంగం 8 15 భజన్ 8 30 తుమ్రీ, దాద్రా 8 45 భజన్. 9 ఆంగ్ల వా 9 15 తెలుగు వా. 9-30 ఆ॥ భా॥ సంగీత కార్యక్రమం (ఢిల్లీ) 11 ప్రభాత సమాప్తి

ఏలూరు బాలల ఆదర్శ క్షేత్రం

ఏలూరు, డిసెంబరు 20 పూజ్యరిషిబాబా ఇక్కడికి విచ్చేసి సందర్శించారు బాలబాలిక సంఘం, బాలభారతి సంఘాల యువజనులు వీరికి పలకలకు పూలదండలతో స్వాగతం పలికి పెట్టారు. తమ తల్లి తండ్రులకు తమకు ఇచ్చే కొద్దిపాటి పెంపకాలకంటే పలకలకానికి రూ 1 కొప్పున 50 పలకలకానాల విధానంగా ఇస్తామని 500 మంది బాలుర పంపకాలు పత్రం బాబుగారి ఇచ్చారు

వాగ్దానం నాటిక

మద్రాసు, డిసెంబరు 23 డిసెంబరు 24 నాడు దక్షిణ రైల్వే ఆంధ్ర కళా మండలి పొందర్శి మహాలో లో సాయంత్రం 6 గంటలకు "వాగ్దానం" నాటకం ప్రదర్శిస్తారు.

క్రీడారంగం

క్రికెట్ పోటీ డ్రా

న్యూఢిల్లీ, డిసెంబరు 21 : న్యూజిలాండ్, భారతదేశాల మ్యాచ్ జరుగుతున్న క్రికెట్ పోటీ నేడు డ్రా అయింది మొదటి ఇన్నింగ్సులో భారతదేశం 7 వికెట్ల నష్టానికి 581 పరుగులు చేసి డిక్లేర్ చేసింది న్యూజిలాండ్ జట్టు రెండవ ఇన్నింగ్సులో 1 వికెట్ నష్టానికి 112 పరుగులు చేసింది

ఆంధ్ర క్రికెట్ జట్టు

మద్రాసు, డిసెంబరు 22: తిరుగ్కొచ్చి జట్టుపై రంజీ ట్రాఫీ పోటీలో పాల్గొనే ఆంధ్ర జట్టులో క్రింది వారిని నిర్ణయించారు

శ్రీ పి ఎస్ వాయుడు (కెప్టెన్), వెంకటగిరి కుమారరాజా (వైస్ కెప్టెన్) యం ఎస్ బి బి గోపాలకృష్ణ, ఎస్ రామారావు, ఎ ఆర్ శ్రీధర్, కె వెంకటరమణమూర్తి, కె వజీరుద్దీన్ జి ఎస్ ఎస్ రాజు, ఎం బి కృష్ణారావు, కె. గోపన్న, బి. జి కె. యోచేంద్ర, ఆర్. బి. ఎస్. శాస్త్రి రావు గారలు (రిజర్వు) యం కె. రామమూర్తి, కె సీతారామరావు, కె బి. బి గోపాలకృష్ణమూర్తి గారలు. జట్టువెంట శ్రీ సి రామదాసుపంతులుగారు ఈ నెల 31 న పోటీ జరుగుతుంది.

రేపల్లె పట్టణ కాంగ్రెసు

రేపల్లె, డిసెంబరు 20 : రేపల్లె పట్టణ కాంగ్రెసు సంఘానికి శ్రీయుతులు కొల్లూరు పాటంమూర్తి, చిట్టి వెంకటేశ్వరశర్మ, అ సత్యనారాయణ, ఎ ఎస్ పాషా, అప్పాజు వెంకటరామయ్య, యన్నం కృష్ణమూర్తిగారలు లోగడ ఎన్నికయినారు ఈ అయిదుగురు కార్యకర్తలు పదిమంది కార్యవర్గ సభ్యులను శ్రీయుతులు పట్లమూడి శ్రీకృష్ణజార్జి రామదాసరావు, అంగడాల లక్ష్మయ్య నాయుడు, తిడికమళ్ళ రామయ్య, పసుపులేటి సీతారామయ్య, పేరంశెట్టి విద్యయ్య, తిరువీధుల కామయ్య, జమేదార్ ఖాదర్ సాహెబ్, నీలా విద్యయ్య, కురుగంటజాన్, శ్రీ ముత్తాపులపాటి బైరాగయ్య గారలను - జిల్లా కాంగ్రెసు ఇప్పుడు నియమించారు ఈ కార్యవర్గం నుంచి రామదాసరావుగారిని పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడుగా, లక్ష్మయ్యనాయుడుగారిని ఉపాధ్యక్షుడుగా, తిడికమళ్ళ రామయ్యగారిని ప్రధాన కార్యదర్శిగా జిల్లా కాంగ్రెసు ఏర్పాటుచేశారు.

పథలు-ఏమా శేషాలు

జాగార్లమూడి కరం ప్ర

ఎలక్ట్రానిక్స్ కర్మాగారం

ఉత్పత్తి ప్రారంభం

బెంగుళూరు, డిసెంబరు 21 భారత ఎలక్ట్రానిక్స్ కర్మాగారం నేడు ఉత్పత్తికి ఉపక్రమించింది

పదిలోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన యీ కర్మాగారం రక్షణశాఖ ఆధీనంలో వుంటుంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కావలసిన ఎలెక్ట్రానిక్స్ సాధన సామగ్రిని తయారుచేయటానికి ఈ కర్మాగారం ఏర్పరచారు కొద్ది సంవత్సరాలలో ఇరవై పాగుకుటీరాలు వారు కూడా ఇక్కడ తయారు అయ్యే వాటిని కొనుక్కోవచ్చు

విడిభాగాల నుంచి దిగుమతిచేసిన విడిభాగాలను కూర్చి తయారుచేసే మొట్టమొదటి 'రిసీవర్లు' ఒకటి రెండుమాసాలలో బయటికి రాగలదట ఒక ఏడాదిలో సుమారు 50 లక్షల రూపాయలు విలువచేసే 'రిసీవర్లు', 'ట్రాన్స్మిటర్లు' ఇక్కడ కూర్చబడతవని తెలిసింది 1960 నాటికి కర్మాగారం పూర్తి ఉత్పత్తి ప్రారంభించగలదు క్రమక్రమంగా విడిభాగాలను కూడా తయారు చేయగలదు

ఇక్కడ 'రాడార్' ను తయారు చేసే ప్రతిపాదనకూడా గలదనీ, రక్షణశాఖ దానిని ఆమోదిస్తే 1957 లో అదికూడా ప్రారంభం కాగలదనీ తెలిసింది

ఫ్రాన్సులోని ఒక కంపెనీ సహకారంతో ఈ కర్మాగార నిర్మాణ నిర్వహణలు జరుగుతున్నాయి ఫ్రాన్సు వెళ్ళి శిక్షణపొంది వచ్చిన 18 మంది భారతీయ సాంకేతికజ్ఞులు ఇప్పుడు ఇందులో పనిచేస్తున్నారు మరో 6 గురు ఇంజనీర్లు త్వరలో ఫ్రాన్సు వెళ్ళనున్నారు. ఫ్రెంచి సాంకేతికజ్ఞులు 9 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు

మద్రాసులో మరొక ఆస్పత్రి

వియత్నాం భారతీయుని భూరి విరాళం

సైగాన్, డిసెంబరు 21 తనపుట్టి పెరిగిన మద్రాసు నగరంలో, ప్రభుత్వం ఒక పాఠశాలను ఒక ఆస్పత్రిని నిర్మించేందుకు కు రు 400000/- లు నియత్నాంలోని భారతీయ వర్తకుడు అబ్దుల్ అజీజ్ విరాళంగా యిస్తానన్నాడట, అని రాయబారాన్ని భారత ప్రభుత్వం అంగీకరించింది

100 పడకలతో ఒక ఆస్పత్రి, ఒక ప్రాథమిక పాఠశాల యేర్పాటు చేయడానికి పని త్వరలో ప్రారంభమవుతుంది అజీజ్ వర్తకం చాలించుకొని స్వదేశానికి వస్తున్నాడు

కాన్పూరు బాంకు ఉద్యోగుల సమ్మె

కాన్పూర్, డిసెంబరు 20 కాన్పూరులో అన్నిటికీ ధరలు మండిపోతూ జీవనపు ఖర్చు పెరిగినందువల్ల ఈ పట్టణాన్ని బ్యాంకు అవార్డులో చెప్పిన రెండవ తరగతినుంచి మొదటి తరగతికి మార్చాలని కోరుతూ కాన్పూరు బ్యాంకు ఉద్యోగులంతా నేటి ఉదయం 10 నుంచి 12-30 వరకూ లైకాయింపు సమ్మెచేశారు రిజర్వుబ్యాంకు కూడా నేడు చెక్కుల బదిలాయింపును నిలుపుదల చేసిం.

సంఘసేవా మహాసభ

బెంగుళూరు, డిసెంబరు 21 భారత సంఘసేవ అమమ వార్షిక మహాసభను మైసూరు రాజప్రముఖ్ యీనెల 27 వ తేదీన లాల్ బాగ్ గ్లాస్ హౌస్ లో ప్రారంభోత్సవం చేస్తారు అప్పటికి బెంగుళూరు గ్రామన్న మజాం సర్కిల్ పెట్, యీసభలో ఉపన్యసిస్తారని తెలుస్తున్నది

రైతుల ఋణబాధ నివారణకు చట్టం

ముఖ్యమంత్రికి నూజివీడు పట్టణ కాంగ్రెసువినతి

నూజివీడు, డిసెంబరు 19 "మీరు కోరిన కోరికలు మాటలతోనూ, ప్రార్థనలతోనూ జరిగేవికావు డబ్బుకావాలి అందుకు అప్పుఅయినా చెయ్యాలిలేదా ఎవరి పహాయమన్నా పొందాలి అందుబాటులో ఉండే పనులన్నీ సాధ్యమైనంతవరకు మీరే చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి గారు నిన్న ఇక్కడ జరిగిన పౌరసన్మాన సభలో అన్నారు

ముఖ్యమంత్రి నిన్న ఇక్కడికి రాగా కానన సభ్యుడు శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు, పట్టణ, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు - పురప్రముఖులు స్వాగతమిచ్చారు

స్థానిక రెవిన్యూ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్బు టెన్నిస్ కోర్టుకు, గిఫర్ మెమోరియల్ ఆసుపత్రిలో ప్రసూతి విభాగానికి ముఖ్య మంత్రి ప్రారంభోత్సవం చేశారు

రెవిన్యూ డివిజన్ ఆఫీసు ఆవరణలో యేర్పాటయిన 'టెన్నిస్ కోర్టు' ప్రారంభోత్సవ సభలో బోర్డు ఉన్నతి పాఠశాల విద్యార్థినులు వందేమాతరం గేయం గానం చేశారు. ముఖ్యమంత్రి పతాకోత్సవం చేశారు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు హనుమంతరావుగారు క్లబ్ చరిత్ర వివరించారు

తూర్పుభి తిరువాతి స్థానిక ఆసుపత్రి, హరిజన విద్యార్థి వసతిగృహాలను ముఖ్యమంత్రి చూచారు విద్యార్థి వసతిగృహం కార్యదర్శి పంజీరావుగారు స్వాగతం చెప్పారు. విద్యార్థులు స్వాగత వివరపత్రం సమర్పించారు.

ఆ తరువాతి గిఫర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో ప్రసూతి చికిత్సా విభాగాధివేశం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వెళ్ళారు సభకు డాక్టరు అలివర్ అధ్యక్షత వహించారు. ఈ భవనానికి యలమర్రురాజా శ్రీ శోభనాద్రి అప్పారావుగారు పదహారువేల రూపాయిల విరాళమిచ్చారు జిల్లాలో వైద్య సహాయ సౌకర్యాలు తగినన్ని లేని పరిస్థితులలో యలమర్రు రాజావంటి ఉదారుల విరాళాలతో చికిత్సా సౌకర్యాలు ఏర్పాటుచేయటం కుటీరం కాగలదని ముఖ్యమంత్రి ప్రశంసించారు పిమ్మట ఆసుపత్రి నర్సుల శిక్షణశాఖ యువతీ యువకులు జాతీయ గేయం గానం జేశారు

అడగడం మంచిదే

అటుతిరువాతి పౌరసన్మానసభ జరిగింది జాగార్లుడి పౌరసంఘం ఎడమవైపు కాలవను మూజివీడు, తిరువూరు, చింతలపూడి తాలూకాల మీదుగా పాడిగించే యేర్పాటువిషయమై తాకుచేసిన కృషి వివరిస్తూ స్థానిక కానన సభ్యుడు ఎమ్ ఆర్ అప్పారావుగారు ప్రసంగించారు

తాలూకా పట్టణ కాంగ్రెసు సంఘాలఅధ్యక్షులు శ్రీ పల్లగాని గోపాలస్వామి, పర్వతనేని వెంకట సుబ్బయ్యగారలు ముఖ్యమంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు

మూజివీడుకు మంచినీటి సప్లయి సౌకర్యం యేర్పాటు చేయించవలసిందిగాను, ఈ పట్టణంలో సాంకేతిక శిక్షణాకేంద్ర మొకటి నెలకొల్పమనీ, రైతుల ఋణబాధలు తగ్గించేందుకు ఋణవిమోచన చట్టం అమలు జరిపించవలసిందిగానూ పట్టణకాంగ్రెసు స్వాగతపత్రంలో అర్థిస్తారని చెప్పారు

జాగార్లుడి జాగరం ఎడమ కాలవ పల్ల ఈ తాలూకాలో ప్రయోజనం పొందే ఆడవి భూములను ఆటవీప్రాంతంనుంచి ప్రత్యేకించి వీటలకు ఉచితంగా ఇప్పించ వలసిందిగా తాలూకా కాంగ్రెసు సంఘం అభ్యర్థించారు

బంజర్లను పేదలకు ముఖ్యంగా హరిజనులకు ఉచితంగా ఇప్పించమని జిల్లా షెడ్యూల్డ్ తెగగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి అర్లప్పగారు ముఖ్యమంత్రికి సమర్పించిన స్వాగతపత్రంలో అభ్యర్థించారు

గోపాలరెడ్డిగారు తమ ప్రసంగంలో సభ్యులకు కృతజ్ఞత చెప్పి ఇట్లా అన్నారు: "ప్రజలు ప్రభుత్వాన్ని చక్కగా అర్థంచేసుకున్నారు ఎక్కడికి వెళ్ళినా ప్రజలు సమస్యలతోనూ అని కావాలి, ఇవికావాలి అని అడగడం సంతోషం కలిగిస్తున్నది ప్రజల కోరికలను మేము నెరవేర్చలేకపోయినా ఉత్సాహంగా వారు అట్లా కోరడం చాలా ఆనందం కలిగిస్తుంది

"ఈ నాడు జిల్లాలో కనిపించే క్లిష్ట పరిస్థితులనేవి కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తిరువాతి యేర్పడినవి కావు ముగల్, బ్రిటిష్ పరిపాలకులు వారసత్వంగా మనకు బదలి వెళ్ళినవి"

ఆ తిరువాతి పందర్భ ప్రణాళికలను ప్రస్తావించి ఇట్లా చెప్పారు "ప్రజలకు కావలసిన ప్రతి పనికీ ప్రభుత్వం పై ఆధారపడడం మంచిదికాదు ప్రజలు కూడా సహకరిస్తే పథకాభివృద్ధి సుగమం కాగలదు ఏ పని చేసినా ప్రజలు ప్రభుత్వాన్ని అర్థం చేసుకుని చెయ్యాలి ప్రజలే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజలు అని భావించాలి

"మీరు అడిగిన కోరికలన్నీ సమంజసమైనవే - సక్రమమైనవే వీలునుబట్టి చేస్తానని మాత్రమే చెప్పగలను మాటలతోనూ, అభ్యర్థనలతోనూ పనులు కావు పనులకు డబ్బుకావాలి డబ్బు కావాలంటే అప్పు చెయ్యాలి, లేదా ఇతరులవద్ద సహాయం తీసుకోవాలి ఇటువంటి పరిస్థితులలో నీలైనంత వరకూ ఆందుబాటులో ఉండే చిన్న చిన్న పనులు మీరే జాతీయ వికాస శాఖ వంటి వాటి ద్వారా లభించే సహాయంతో పూర్తి చేసుకోవాలి"

అభ్యున్నతి కార్యక్రమాలలో సహకరించ వలసిందిగా విజ్ఞప్తి చేసి విద్య విషయం ప్రస్తావించి విద్యార్థులు చదువులను అశ్రద్ధచేసి రాజకీయాలకు అధిక ప్రాముఖ్య మిచ్చే వైఖరిని సహింపరాదని ముఖ్యమంత్రి హెచ్చరించారు డాక్టరు, ఇంజనీర్ల వంటి వారి అవసరం ఎంతగానో ఉన్న ఈ పరిస్థితులలో విద్యార్థులు చదువులను అశ్రద్ధచేయరాదని హితవు చెప్పారు మూలపీరరాజు వయ్యగారు వందన సమర్పణ చేశారు

ఆ తిరువాతి యలమర్రు రాజా ఏర్పాటుచేసిన విందులో పాల్గొని ముఖ్యమంత్రి ఆగిరిపల్లి వెళ్ళి సంస్కృత కళాశాలను చూచారు

హైదరాబాదు స్టేటు బ్యాంకు వ్యవహారాలు

హైదరాబాదు స్టేటుబ్యాంకు వ్యవహారాలు సక్రమంగా నిర్వహింపబడటం లేదని రిజర్వు బ్యాంకు ఫిర్యాదు చేసిందా అని అడిగగా, ఈ బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీక్రింద వున్నదనీ, రిజర్వుబ్యాంకు గట్టి జాగ్రత్త వహిస్తున్నదనీ కొన్ని వ్యతిరేక ఫిర్యాదులు వచ్చాయిగాని, వాటన్నిటినీ ఇక్కడ పల్లడించజాలమనీ మంత్రి అన్నారు

గ్రామీణ పరపతి సౌకర్యాల పరిశీలనసంఘం ఇటువంటి విలీనం అవసరమని సూచించిందికదా, దానిని ఆమోదించారా అని అడిగగా, ఆ సూచనలను అతురతతో అమలు జరుపుతామని చెప్పజాలరనీ, ఏమైనా ఈ విషయం ఆలోచనలో వున్నదనీ, అయినప్పటికీ స్టేటు బ్యాంకు లన్నిటినీ భారతప్రభుత్వ బ్యాంకుతోగానీ, రిజర్వు బ్యాంకుతోగానీ విలీనం చేసివేయటం సాధ్యం కాదనీ మంత్రి చెప్పారు

కాశ్మీర్‌తో ఆర్థిక ఒడంబడిక

న్యూఢిల్లీ, డిసెంబరు 21: రాజ్యాంగం 378 వ నిబంధన ప్రకారం కాశ్మీరు ప్రభుత్వంతో యూనియన్ ప్రభుత్వం త్వరలోనే ఆర్థిక ఒడంబడిక చేసుకుంటుందని అంతరంగిక ఉపమంత్రి శ్రీ దాతార్ లోక్ సభలో శ్రీ రాధాకృష్ణముది ముఖర్జీ ప్రశ్నకు జవాబిచ్చారు

ఇంతవరకూ జరిగిన ఆర్థికపు ఏర్పాట్ల ప్రకారం కాశ్మీర్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం ఏడాదికి రెండున్నర కోట్లరూపాయలు పరిహారం ఇస్తున్నారు

పరిహారం కాశ్మీరుకే ప్రత్యేకం ఇవ్వడంలేదు వి తరగతి రాష్ట్రాలకు ఇస్తున్నారని శ్రీ దాతార్ చెప్పారు ఎంతకాలం పరిహారం ఇచ్చేది ముమ్మందు ఒడంబడికలో నిర్ణయిస్తారు.

రాష్ట్ర వార్తలు

తిరుపతి

ఉద్యోగ విరమణ చేసిన శ్రీ కంఠం పాటి సుబ్రహ్మణ్యశాస్త్రికి శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థి ఉపాధ్యాయులు వీడ్కోలు యిచ్చారు. సభకు ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు శ్రీ వై బాగేశ్వరరావు వీడ్కోలు పత్రం సమర్పించారు శ్రీ యు తులు వీరయ్య, పదాశివరెడ్డి, మోహనరంగం, దంగ్రలాయుడు, రామచంద్రయ్యశెట్టి సుదర్శన్, రామమూర్తి, బాగేశ్వరరావులశాస్త్రిగారలు ప్రసంగించారు

పాలకొల్లు

పెండి, బంగారు వర్తకసంఘం అధ్యక్షుడు శ్రీ పాటి శ్రీరాములు పరలోక గతి గలిగింది శ్రీ బంగారు విశ్వనాథం అధ్యక్షత వహించారు శ్రీయుతులు కాజ వెంకన్న, కొసవ మూర్తయ్య, గార్ల వెంకటరత్నం, బాగులకొండ విశ్వనందయ్య గురజాపు సత్యం ప్రసంగించారు

చిలకలూరిపేట

బి యల్ టి డి కంపెనీ గుమాస్తాల సంఘ సర్వసభ్య సమావేశము డిసెంబరు 16 వ తేదీన జరిగినది నూతన సంవత్సరమునకు శ్రీయుతులు యం సుబ్బారాయుడు అధ్యక్షులుగా, వి సిద్ధయ్య కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు పెంటరు కార్యనిర్వాహక సభ్యుడుగా శ్రీ టి వి జి కృష్ణమూర్తి ఎన్నికైనారు మరి ఏడుగురితో శ్రీ కాంచి కార్యనిర్వాహక వర్గము, మరి ముగ్గురితో ఆడిట్ సంఘం ఎన్నుకొన్నారు

పొన్నమండ

రాజోలు రెంజ సీనియరు డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ ఆర్ సత్యనారాయణ పదేళ్ళ శిక్షణకై వెడుతున్న సందర్భంలో సెంటర్ తరగతి ఉపాధ్యాయులు వీడ్కోలు యిచ్చారు. శ్రీ ఎ గోపరాజు అధ్యక్షత వహించారు శ్రీ వి వెంకటరత్నం, శ్రీ యం ప్రసాద్ పంచరత్నాలు పదిగారు శ్రీ యు. వి రెడ్డి, ప్రభృతులు మాట్లాడారు శ్రీ జి వి కె ఘనాచార్యులు వందన సమర్పించారు

కురిచేడు

పట్టణ వినోదమందిరం సర్వసభ్య సమావేశం శ్రీ యం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది శ్రీ రావూరు వెంకటపలను కార్యవర సభ్యునిగా ఎన్నుకొన్నారు గ్రామంలో స్థానిక గ్రంథాలయ శాఖను నెలకొల్పాలని కోరుతూ తీర్మానించారు బడ్జెట్‌ను ఆమోదించారు విశోధ మందిర దాతశ్రీ రావిపోలు సుబ్రహ్మణ్యం (మద్రాసు న్యాయకళాశాల విద్యార్థి) సూర్యగ్రహణం రోజున క్రమాదికతాత్తు సముద్రంలో మరణించినందుకు సంతాపం వెల్లడించారు.

ఉప్పలపాడు

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు కలసి అమరజీవి వర్ధంతి జరిపాయి ఊరేగింపు అనంతరం శ్రీ బొగ్గవరపు అమ్మయ్య అధ్యక్షతన సభ జరిగింది శ్రీ బాలి చెని సుబ్బారావు, శ్రీ సిమ్మరాజు సత్యనారాయణ ప్రసంగించారు వచ్చే అక్టోబరుకు విశాలాంధ్ర ఏర్పడాలని కోరుతూ తీర్మానించారు.

తాడిపత్రి

తపాలాశాఖ కార్యాలయంలో సామాన్య జాతీయోత్సవం జరిగింది. శ్రీ డి కె వెంకోబరావు వివిధ శాఖలలో పనులను ప్రజలకు వివరించారు

ఖమ్మంమెట్టు

స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో, భక్తబృందం అధ్యక్షత 'అఖండ హరినామసంకీర్తన సప్తాహం' నిర్వహింపబడుతున్నది పట్టణంలోగల భక్తులూ, పౌరులూ, ప్రతిదినం వందలసంఖ్యలో యీ సంకీర్తనోత్సవాలలో పాల్గొంటున్నారు

పిండిపోలు

ఖమ్మంతాలూకా పిండిపోలు గ్రామంలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు యీ నెల 19 వ ఒక పెద్ద బహిరంగసభ, పూరేగింపు జరిగింది కాంగ్రెస్ అకియా దళాలను గురించీ, కమ్యూనిస్టుల సంఘ వ్యతిరేక దర్యాలగురించీ, కాల్వారీకరణం గురించీ, ఓపరంగా యీ సభలో చాలామంది ఉపన్యసించారు జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాయ్ హీరాలాల్ మారియా, వరంగల్ జిల్లాకాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ యస్ రామచంద్రారెడ్డి మరికొందరు ప్రముఖులుకూడా ఉపన్యసించారు ఇప్పటికి చాలాకాలంనుండీ, కమ్యూనిస్టులకు బలిష్ఠమైన దుర్గంగా భావించబడుతున్న పిండిపోలు గ్రామంలో యీ విధంగా పెద్దయెత్తున కాంగ్రెస్ బహిరంగసభ, పూరేగింపు జరగడం విశేషంగా భావిస్తున్నారు

ఆకివీడు

శ్రీ గజానన సంఘ అధ్యక్షతన యీ నెల 18 నుంచి హరికథాకాలక్షేపములు జరుగుతున్నవి ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పులపర్తి వెంకటసుబ్బారావు అగ్రాసనం వహించారు శ్రీ తిమ్మిడిపాటి కామేశ్వరరావు శ్రీ గొలపల్లి కనకం, శ్రీ పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రసంగించారు శ్రీ కోటిపల్లి ప్రకాశరావు (ఫిడేలు) శ్రీ కొంతం గంగరాజు (మృదంగం) గారల సహాయంతో రామాయణ హరికథ ప్రారంభించారు

ప్రస్తుత కార్యవిధానాల్లో అయోమయ పరిస్థితి

డాక్టరు లోహియా విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 21 స్పష్టమైన సూత్రాలకు చిత్రాలకు సేమీ లేకుండా సిద్ధాంతాలను అమలు జరపడానికి ప్రయత్నించటమే ఆదర్శవిరుద్ధాంతాలలో ప్రస్తుతం కనిపిస్తున్న అయోమయపరిస్థితికి కారణమని ఈ పరిస్థితి ఇక్కడ జరిగినసభలో సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టరు రామమనోహర్ లోహియా అన్నారు కానన్ విధి సభ్యుడు శ్రీ జి రాజారామ్ సభకు అధ్యక్షత వహించారు 'నిర్గుణ, సగుణాలనే' అంశం పై ప్రసంగిస్తూ డాక్టరులోహియా ఇట్లా వివరించారు

"వివరాల సంగతేమో పట్టించుకోకుండా అమలులో పెట్టడం ఎట్లాగని ఆలోచించకుండా సోషలిజమ్, సమత, అహింస, అధికారవికేంద్రీకరణ, ప్రజాస్వామ్యం అనే సార్వజనీన సూత్రాలకు అధిక ప్రాముఖ్యమిచ్చేవారే నేడు ప్రజల ఆలోచనల్లో కనిపిస్తున్నది వీటన్నింటికీ గట్టిపునాదులను కలిపించి, సరియైన స్పష్టమైన అర్థాలను ఇవ్వడానికి ఎవరూ ప్రయత్నిస్తున్నట్లు కనిపించదు

"ఇటువంటిఆలోచనల సర్వసమానంగానే ఒకవైపు దొంగలు, తెలియకుండానే ఆత్మవంచన మరొకవైపు శక్తిహీనత అసామర్థ్యాలు పెంపొందినవి

"ఒకవైపు కాంగ్రెసువారిలో సిద్ధాంతపు భేదాలేమీ లేనేలేనే భావ మనిపిస్తున్నా మరొకవైపు ఉన్న లేదా లేమో స్పష్టమవుతుంటే ఉన్నవి వాస్తవంగా ఒక సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తికి ఆ సిద్ధాంత సూత్రాన్ని వివరించేటప్పుడు చిత్రి మొకట కళ్ళకు కట్టినట్టు ఎప్పుడూ కనిపిస్తూనే ఉంటుంది

"సర్వసామాన్య సిద్ధాంత సూత్రాలుగా రూపొందిన నిరాకారప్రతిపాదనలను స్పష్టమైన వాస్తవికాంశాలకు గల సంబంధం చాలా ముఖ్యం ఉదాహరణకు సమత అనే ఆదర్శం తీసుకుందాం ఈ ఆదర్శాన్ని ప్రపంచమంతా ఆమోదించింది అయితే దాన్ని ఆచరణలో పెట్టాలంటే దానికి స్పష్టమైన అర్థం రూపొందించుకోవాలి వ్యక్తి సాంఘిక పరిధిని నిర్ణయించడంవంటి పద్ధతుల ద్వారా 'సమానత్వం' అనే అదర్శానికి అర్థం ఇచ్చేందుకు సోషలిజమ్ ప్రయత్నించింది ప్రత్యేకాంశాలనేవి లేకుండా అంతా సర్వసామాన్య సిద్ధాంతంగా చెప్పడం అట్టి బూటకం అట్లాగే పర్యవసానం చేసే సూత్రం లేకుండా కేవలం ప్రత్యేకాంశాలకే అధిక ప్రాముఖ్యమిస్తే అర్థంపర్థంలేని కకోరప్రతిమే జీవితవిధానమై మారుతుంది అందువల్ల ఈ రెంటికీ సమన్వయం కుదర్చడం అవసరం"

ప్రజాసేవకు అసక్తిముఖ్యం

ప్రధాని నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, డిసెంబరు 21: ప్రజాసేవలో ఎంతమంది పాల్గొంటున్నారనే దానికంటే వారెంత అసక్తితో పనిచేస్తున్నారనేది చాలా ముఖ్యమని ప్రధానమంత్రి అన్నారు

భారతీయ దళితసంఘం కార్యకర్తలు ప్రధానిని చూడబోయారు అప్పుడు వారితో మాట్లాడుతూ అయన ఇట్లా అన్నారు నిర్మాణకార్యక్రమానికి కావలసింది సమర్థత, ఆసక్తిగల వారు జనం చాలా మంది వుండటం ఎన్నికలకు పనికి వస్తుందికాని నిర్మాణ కార్యక్రమానికి కాదు మనం ఇంకా ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యం సాధించవలసివుంది అందుకు ప్రజలు కష్టపడి పనిచేయాలి

జోర్డాన్‌కు ఆర్థిక సహాయం

ఈజిప్టు, సౌదీ అరేబియాల సూచన

బ్రిటన్ ఉచ్చునుండగొట్టాలని యత్నం

డెమాస్కస్, డిసెంబరు 21: జోర్డానకు ఏ మేటా బ్రిటన్ యింక ఆర్థిక సహాయం ఇస్తున్నదో, అంతా తాము ఇవ్వగలమని ఈజిప్టు, సౌదీ అరేబియా ప్రభుత్వాలు జోర్డన్ ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తున్నది

ఈ విషయాన్ని సిరియా ప్రభుత్వానికి ఇక్కడి ఈజిప్షియన్ రాయబారి తెలపగానే సిరియా మంత్రి మండలి ఇవాళ అత్యవసర సమావేశం జరిపి చర్చించింది

బ్రిటిష్ రాజ్యాన్ని బ్రిటిషువారు అదుపులో ఉంచుకోడానికి బ్రిటిషు ఆర్థిక సహాయమే కారణం అందువల్ల జోర్డాన్‌ను బ్రిటిషువారి ఉచ్చులోనుంచి తిప్పిందడానికి ఈజిప్టు సౌదీ అరేబియాలు ఈ సూచన చేశాయి సిరియా మంత్రివర్గం ఈ సూచనపట్ల సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది

రష్యా నాయకుల ప్రసంగాలు

బ్రిటిష్‌మంత్రి విమర్శ

లండన్, డిసెంబరు 21: జెనీవా ఉపసంఘం అనేది మరీ తొందరపాటుగా వచ్చి పనిచేసిందువల్ల, రష్యా ఉపగ్రహ రాజ్యాలకు "శైత్యభారం" చేసిఉంటుంది; అందువల్ల రష్యన్ నాయకులు ఆసియాలో కొంచెం "వేడి వేడి" ఉపన్యాసాలిచ్చారు

బ్రిటిష్ విదేశాంగశాఖ స్టేట్‌మంత్రి లార్డ్ రీడింగ్ రష్యన్లకోరణి చూపిచేసిన తోడ విదానం ఇది

బుల్గానిన్, క్రుశ్చేవ్‌లకు బ్రిటన్ ఇచ్చిన విందులో వంపిన ఆహ్వానాన్ని ఉపసంహరించుకోవాలని లార్డ్స్ సభలో కొందరు సూచించారు ఉపసంహరించుకోవాల్సిన అక్కరలేదని చెప్పారు లార్డ్ రీడింగ్ ఇంకా ఇలా చెప్పారు కామన్వెల్త్ అంటే బలీయమైన అనుబంధం ఆసేసంగతి రష్యన్లకు బోధపడటంలేదు వారు భారతదేశంలో పర్యటిస్తున్న సమయంలోనే, కామన్వెల్త్ అనుబంధాల ప్రాధాన్యం గురించి భారతప్రధాని నొక్కి నొక్కి చెప్పారనేమాట ఎవరూ మరిచిపోకూడదు

ఆఫ్ఘనిస్తాన్ ఆయుధ సేకరణ

కమ్యూనిస్టు దేశాలలో కొనుగోలుకు ఏర్పాట్లు

కాబూల్, డిసెంబరు 20 రష్యా నుంచికాని, తూర్పు యూరప్ దేశాల నుంచికాని ఆయుధసామగ్రిని ఆఫ్ఘనిస్తాన్ కొనవచ్చునని తెలుస్తున్నది

పాశ్చాత్యదేశాలనుంచి ఆయుధాలను కొనడం కష్టమౌతున్నదనీ, కొన్నవానిని పాకిస్తాన్ భూభాగంలో రవాణాచేసి తెచ్చుకోడం దుర్ఘటమౌతున్నదనీ ఆఫ్ఘన్ అధికారులు స్పష్టంగా చెపుతూనే ఉన్నారు

భూమిశిస్తులో పంచాయతీల వాటా

రాష్ట్రసంఘ అధ్యక్ష కార్యదర్శుల విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 20 భూమిశిస్తులో రెండవతరగతి పంచాయతీలకు రావలసిన సూటికి రూ 12 8-0 యిక ముందు రాకుండా పంచాయతీల చట్టాన్ని సవరించడం అన్యాయమని వివరిస్తూ ఆంధ్రరాష్ట్ర పంచాయతీల సంఘం కాకినాడ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు శ్రీ కె వి సరసింహమూర్తి, వి ముత్యాలరావుగారలు ఒక ప్రకటన చేశారు పంచాయతీల ఆయవ్యయాల తనిఖీఖర్చును 1950 పంచాయతీల చట్టం 74-వ నిబంధన ప్రకారం ప్రభుత్వమే భరించవలసి ఉండగా, ఆ పద్ధతిని సవరించి, ఖర్చును పంచాయతీలే భరించాలనడం అన్యాయమని కూడా వారిద్దరూ ఆ ప్రకటనలో విమర్శించారు 1950-వ సంవత్సరం పంచాయతీల చట్టంలోని 71, 74-వ నిబంధనలను యదాతథంగా ఆమోదించవలసిందిగానూ, కాకినాడ పంచాయతీ బోర్డుల సంఘం చట్టానికి సూచించిన సవరణలను ఆమోదించవలసిందిగానూ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేయమని పంచాయతీబోర్డులకు వారు విజ్ఞప్తి చేస్తున్నారు

ఇస్లామియా కళాశాల పజ్రోత్సవం

కర్నూలు, డిసెం 21 ఇక్కడ ఇస్లామియా ఆరబిక్ కళాశాల పజ్రోత్సవం యీనెల 24 నుండి 31 వరకూ జరుగుతుంది గవర్నరు శ్రీ త్రివేది అధ్యక్షతన సహిస్తారు అలిఘర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ జకీర్ హుసేన్ ప్రైవేటిక్ ప్రారంభోత్సవం చేస్తారు

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

28-12-55 బుధవారం | 60 పేజీలు వెల 4 అణాలు

ఈవారం మధ్య పుటలలో

త్రివర్ణచిత్రం: సూర్యకుమారి-బీగంపారా

వర్ణచిత్రాలు దిలీప్‌కుమార్, జానకి ఇంకా ఎన్నో

సినిమా ఫొటోలు

కొత్త శీర్షికలు

చోళీ డిజైన్ (వనితాలోకం)

న్యూఢిల్లీ లేఖ —శ్రీకృష్ణ

వ్యాసుని వ్రాయసకాడు (ప్రాచీనగాథాలహరి)

టెలిఫోన్ కథ —జి ఎన్ రాధాకృష్ణ

లేడీస్ క్లబ్ (పెద్దకథ) —వెంపటి సచ్చిదానందశర్మ

భూషణం వైరాగ్యం (కథ) —రవణ

ఉద్యమనాయకుడు వినోబాభావే (వ్యాసం)

అపూర్వ హంతకులు (డిటెక్టివ్ సీరియల్) —ఎడ్గార్ వాలెస్

సమన్వయలతో రణం —అవసరాల రామకృష్ణరావు

ఇంకా అబల (సీరియల్), వనితాలోకం, సినిమా, బాలసాహితి, మార్టిన్‌కాట్లర్ (సీరియల్) వగైరా

మీ శిరోజములలోని ఆకర్షణీయమైన ఉంగరాలను బాగుగా ఉంచుకొనండి

టామ్‌కో సుగంధిత కొబ్బరి తలనూనె వాసనతైలమైనది అయినాకూడ మీ శిరోజములను రేగిపోకుండా ఉంచి సహజమైన ఉంగరాలను బాగుగా ఉంచుతుంది రమ్యమైన మల్లె, గులాబి మరియు లవండర్ పూల పరిమళములలో మీ ఇష్టమైన దానిని ఎంచుకొనండి

భారతదేశములో 25 ఏళ్లగా అందరికీ ప్రియమైన తలనూనె మీ శిరోజములను పారమునకు ఒకసారి టామ్‌కో కొబ్బరినూనె షాంపూతో దుద్దుకొనండి ఇది మీ శిరోజములను మెత్తగా మరియు సహజమగు ఉంగరములు తిరిగి ఉండుటకు సహకరించును

టామ్‌కో సుగంధిత కొబ్బరి తలనూనె మరియు షాంపూ

A TATA PRODUCT

ప్రభుత్వం కోరేది సమాజ వాదం మహాబ్యాంకు లక్ష్యం సమాజసేవ

ఇప్పుడు ప్రజాధిక్యతతో ముద్రపుటగా మూడో ఏట నడుస్తున్న, "ది న్యూ ఇండియా చిట్ ఫండ్ అసోసియేషన్" లో సభ్యులుగా చేరండి

సభ్యులకు పోనసు సౌకర్యాలు!!

వివరములకు:

యస్. యస్. యస్. సుబుద్ధి,

పోంపేట (పోస్టు), శ్రీకాకుళం జిల్లా



150 పౌండ్లవరకు గరిష్ఠమైనప్రెషరు గాని 580 అడుగుల గరిష్ఠమైన హెడ్‌వరకు గాని, పనిచేయును విరుద్ధమైన యెరతెనిని లూబ్రికేటింగు యేర్పాటు గలదు

వాటర్ సప్లయి స్పెషలిస్టు లిమిటెడ్, 45, తంబు చెట్టి వీధి, మద్రాసు-1

EVEREST WSS. 54. 11

ప్రణాళిక ప్రగతి నంబరు 2
ఆహారోన్ముఖము
ప్రజా సంక్షేమమునకు
ప్రజా ప్ర

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు సంవత్సర మార్గశిర మాస పక్షము
1955- సం॥ డిసెంబరు 26 శుక్రవారం
తిథి పక్షము రా॥2-20 తు॥ భా॥ 9-38 వర్జ్యం 24-37 ల 26-2 వ
సం॥ దక్షిణ డిసెంబరు 24 శనివారం
తిథి పక్షము 24-50 రేవ 9-17 వర్జ్యం లా 4-24 ల 5-56 వ

ఆంధ్రపత్రిక
ఉన్న చేయని యొనరించిన
కరకర యుక్తియును తన మనంబున కగుదా
కొరంబడ పనిపేయుటకు
తరాయణము పరమధర్మపథముంతెల్లన్
(మహాభారతము)
శ్రీ విశ్వావసు సం॥ మార్గశిర మాస పక్షము
శుక్రవారం

ప్రధానమంత్రి పథకం

భారత దేశాన్ని అయిదు మండలాలుగా విభజించి, ఒక్కొక్క మండలానికి ఒక నిలవా ఏం భవాన్ని ఏర్పరచడం అత్యంత వాంఛనీయం అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ లోక్ సభలో చేసిన సూచన నిరాక్షేపణీయమైనది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వ్యవహారాన్ని శాశ్వతంగా సంతృప్తికరంగా పరిష్కరించడానికి, పరిహార్దు సమస్యలు ఉత్పన్నం కాకుండా చేయడానికి ప్రధాన మంత్రి పథకాన్ని అమలు చేయడం మంచి మరొక పద్ధతి లేదు భాషా రాష్ట్రాలకు ప్రధాన మంత్రి విముఖుడుగాని ప్రతికూలుడు కాడు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ఆ ప్రకారం ప్రభుత్వ వ్యవహారాలను, విధానాలను రూపొందించడానికి శ్రీ నెహ్రూ ఎన్నడూ సంకోచించ లేదు తమకు ఇష్టం వున్నా, లేకపోయినా ఆంధ్రులందరూ కోరుతున్నారు గనుక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేసినప్పుడే భాషా రాష్ట్రాల విషయంలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వైఖరి వెల్లడి అయినది ప్రధానమంత్రి పథకాన్ని ఆమోదించితే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం ఆగిపోవడం గాని, రాష్ట్రాల అధికారాలు తగ్గిపోవడం గాని జరగదు రాష్ట్రాల మధ్య ఎక్కువ సామరస్యం, సఖ్యత పెంపొందించడమే ప్రధాన మంత్రి పథకం లక్ష్యం

భాషాతత్వం ప్రమాదకరం అని, దేశ ఏకత్వాన్ని, జాతి ఐక్యతాన్ని విచ్ఛిన్నం చేయగలదని ఇటీవలి చరిత్ర కూడా హెచ్చరిస్తున్నది భాషాభిమానం, దేశాభిమానం వలె వాంఛనీయమైనదే స్వభాషాభిమానం అతి అయినప్పుడు అన్య భాషలను ద్వేషించడంగా మార్పు పొందుతుంది. ఈ ప్రమాదాన్ని నివారించడానికే శ్రీ నెహ్రూ దేశం స్వాతంత్ర్యం పొందినప్పట్నుంచీ ప్రయత్నిస్తున్నారు ఈ ప్రయత్నం ఫలప్రదం కావడానికి వారు అధికారాన్ని గాని, ప్రజల్లో గల పలుకుబడిని గాని వినియోగించ లేదు ప్రజాభిప్రాయాన్ని మార్చడానికి గాంధీజీ అనుసరించిన మార్గాన్నే వీరూ అనుసరిస్తూ వున్నారు

ప్రాచీన కాలంలో భారత దేశం మండాలాలుగానే విభాగమై వుండేది ప్రాంతీయ రాజ్యాలు, సామ్రాజ్యాలు ఏర్పడి వున్నప్పుడు కూడా, ఒకే భాష మాట్లాడే వారందరూ ఒకే మండలంలో గాక, ఒకే మండలంలో రెండు మూడు, భాషలు మాట్లాడే వారున్నట్లు చరిత్ర పల్లడించింది రాజభాష, పైభాష, అన్ని భాషలు సమంగానే అభివృద్ధి పొందినవి అన్ని భాషల సాహిత్యమూ సమానంగానే వికసించింది ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఆధునికావసరాల దృష్ట్యా కొన్ని సవరణలు చేసి, ఆ పద్ధతిని పునరుద్ధరించడానికి సంకల్పించారు భారతీయ చరిత్రను పూర్తిగా పరిశోధించిన వారవడంవల్ల, భారత దేశాన్ని అయిదు మండలాలుగా విభాగించినా, కేంద్ర ప్రభుత్వాధికారానికి భంగం కలగని విధంగా ఈ పథకాన్ని రూపొందించారు భారత ప్రభుత్వాధికారులు ప్రధానమంత్రి సూచనను పరిశీలిస్తున్నారు ఈ పథకాన్ని శాసనబద్ధంచేసి అమలు జరపడంలో ప్రభుత్వం కొత్త సమస్యలను ఎదుర్కొ నవసరం లేదు కాని ప్రారంభంలోనే, రాష్ట్ర గవర్నర్ల పదవిని, రాష్ట్రీయ న్యాయస్థానాలను రద్దుచేసి మండలాధిపతులను, న్యాయస్థానాలను ఏర్పరచడం వాంఛనీయం గాదు. రాష్ట్రీయ గవర్నర్ల పదవిని క్రమంగా రద్దు చేయవచ్చును కాని రాష్ట్రీయ న్యాయస్థానాలను రద్దు చేసి వేయడం వాంఛనీయం గాదు. అయితే, అయిదు మండలాలకు అయిదు న్యాయస్థానాలను ఏర్పరచడం అవసరము, తప్పనిసరి అయినప్పుడు, ప్రతి రాష్ట్రంలోనూ ఈ న్యాయస్థానశాఖను ఏర్పాటు చేయవలసి వుంటుంది ప్రధానమంత్రి ప్రతిపాదనలను అధికారులు పరిశీలించడం పూర్తి అయ్యేవరకూ ఆగక, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజా సంస్థలు వెంటనే పరిశీలించి ఒక నిర్ణయానికి రావడం అత్యంత వాంఛనీయం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రసంగం మరాచిన మీదట జాన్తనానికి ఈ పథకాన్ని గురించి విచారించవలసిన దేమీ లేదు

పరిహార్దుల విషయంలో ప్రధానమంత్రి తెలిపిన విషయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాము భాష ఆధారంగా ఈ నాడు రాష్ట్రాల పరిహార్దులు నిర్ణయమైతే, అవే శాశ్వతంగా వుండిపోగలవని విశ్వసించడానికి వీలుగాదని, పరిహార్దు ప్రాంతాల్లో వివిధ భాషల వారి నివృత్తి మారిపోవడం అత్యంత సంభవమని పరిహార్దు సమస్యల పరిశీలన సందర్భంలో ఇదివరకు తెలిపియుంటిమి కనుక పరిహార్దుల విషయంలో ఏరాష్ట్రమూ పట్టుదల చూపనవసరం లేదు భాష, సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి దట్టబద్ధమైన రక్షణలను కల్పిస్తే పరిహార్దులు ఒక సమస్య కానవసరం లేదు

భారత పత్రికల నిష్పక్షపాతం

ప్రవ్దా ఉపసంపాదకుని ప్రశంసం

న్యూఢిల్లీ, డిసెంబరు 21: భారతీయ పత్రికలలో నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తున్నారని 'ప్రవ్దా' పత్రిక ఉపసంపాదకుడు జాకోవ్ ప్రశంసించారు. వార్తా ప్రచురణలో పార్టీపక్షాలు కాని, మార్పు ప్రాయత్నం కాని లేదని జాకోవ్ అన్నారు

బుల్గానిన్, క్రుష్చేవ్ ల పర్యటన సందర్భంలో పత్రికా సోవియట్ పత్రికా రచయితలు, ఛాయా-చిత్ర గ్రాహకులూ కలిసి భారత పత్రికా రచయితలకు నేదిక్కక విందు చేశారు

పత్రికా వేదనిలో భారత పత్రికా రచయితలు కొందర్ని రష్యా రమ్మని ఆహ్వానిస్తున్నట్లు జాకోవ్ తెలియజేశారు.

బాహ్య పటాటోపం నేటి మానవుడి పరమ శత్రువు

భారత తత్త్వవేత్తల మహాసభలో శ్రీ మహాదేవన్ అభిభాషణ

అంతర్ముఖ దృష్టి ముఖ్యమని హితవు

నాగపూరు, డిసెంబరు 21 "బాహ్యాడంబరానికి అధిక ప్రాముఖ్యమిచ్చి మానవుడు ఈనాడు తనకుతానే శత్రువైనాడు ఆధునిక యుగంలో జీవితమనేది నిరాడంబరమైనదిగాక, బహువ్యాపకముల పుట్ట అయింది ఈ జీవితం సమైక్యతకుగాక, యదాయదలైపోవడానికి కారణమైంది అంతర్ముఖ జీవితమనేదే లేకుండాపోయింది," అని అఖిలభారత తత్వశాస్త్రవేత్తల కాంగ్రెసు 30 వ మహాసభ అధ్యక్షోపన్యాసంలో మద్రాసు విశ్వవిద్యాలయం అధ్యాపకుడు డాక్టరు మహాదేవన్ అన్నారు

ఈ సభ నేటి వుదయం ఇక్కడ ప్రారంభమైంది మూడురోజులు జరుగుతుంది దేశమంతటినుంచి 125 మంది ప్రతినిధులు వచ్చారు

సభ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పండిత రవిశంకర్ శుక్లా సభకు ప్రారంభోత్సవం చేస్తూ ఇట్లా అన్నారు: "నిజమైన తాత్విక చింతనను పెంపొందించుకునే విషయంమీదనే ఈనాటి మానవజాతి శాంతి సుఖాలు ఆధారపడి ఉన్నవి ఈ రకం చింతన ప్రజలలో పెంపొందించే విషయమై ఈ సభ నిర్వర్తించవలసిన గురుతర బాధ్యత మీ అందరికీ తెలిసినదే

"సాంకేతిక రంగంలో ఈయుగంలో మున్నెన్నడూ కని విని ఎరగని అభివృద్ధిని మానవ మేధాశక్తి సాధించింది అయితే ఇంతగా తాత్విక-చింతన నిర్లక్ష్యంచేసి భౌతిక సిద్ధాంతాలపట్ల విముఖభావం వహించడం మాత్రం ఇదివర కెన్నడూ జరగలేదు

"అణు పరిశోధనలు, తత్సంబంధమైన కృషి ఈనాడు మానవజాతికి మహా ప్రమాదంగా పరిణమించినవి బలహీనులే ఒకవేళ ఏ చిన్నతప్పు చేసినా, ఈ మారణాయుధాలు నిలువు కొండవం చేసి మానవజాతిని అంతరింపచేయగలవు"

డాక్టర్ టి యమ్ పి మహాదేవన్ అధ్యక్షోపన్యాసంలో 'మానవునిస్వస్వరూపాన్వేషణ కృషి' అనే అంశంపై ప్రసంగిస్తూ, ఇట్లా అన్నారు: "ఆధునిక మానవునికి మితిమీరిన బాహ్యాడంబరం అనే వ్యాధి పట్టుకున్నది తత్వశాస్త్రం తనకు తాను హీనుడు కాకవిరోధి అయిపోయినాడు. తన సుఖం కోసం కృషిచేయవున్నాటికీ శాంతి కానిక అయిపోయినాడు

తన శాంతి ధ్వంసకర రక్షణకారకం సృష్టించుకున్న ఆయుధాలు అతనికే శాపం చేస్తాయని బెదిరిస్తున్నవి ఈ ఎండమావుల కోసం మానవుడు చేస్తున్న కృషినుంచి దృష్టిని మళ్ళించాలంటే అర్థంపర్థంలేని ప్రాపంచిక అధికారం కోసం అతడు చేస్తున్న కృషినుంచి మానవుని ఆలోచనలను మరొక వైపుకు త్రిప్పాలి

నిజమైన సుఖమనేది అంతర్ముఖంగానే ఉంటుంది ఈ బయటి పటాటోపానికి మోసపోని వారికి మాత్రమే నిజమైన సుఖం లభిస్తుంది. ఆత్మజ్ఞాని మాత్రమే నిజంగా సుఖపడగలడు

కాలం మారితే

"కాలం మారి, చరిత్రలో అయోమయ పరిస్థితి యేర్పడ్డప్పుడు మానవుడు గొప్ప గొప్ప వాటన్నింటినీ విస్మరించి తత్వజిజ్ఞాస ప్రారంభిస్తాడు శేక పోతే వచ్చిపోతాడు మరి ఈనాడు మానవజాతి అంతటి అయోమయావస్థలో ఉన్నది అత్యద్భుత వస్తుసంపత్తి, శాస్త్ర పరిశోధనలు జరిగితే జరిగి ఉండవచ్చు కాని ఈనాటి మానవజాతి మాత్రం ఇదే అయోమయావస్థలో ఉన్నది ఎంత సంపాయించాం? ఎంతకాలం బ్రతికాం? అనే వాటినిబట్టి మానవుని తెలివి తేటలను, సుఖాన్ని లెక్కపెడ్తామా?

"భారతీయ తత్వశాస్త్రం అంతర్ముఖదృష్టికి అధిక ప్రాముఖ్యమిచ్చినా ఈనాడు ఈ కాష్ఠ పటాటోప దృష్టివల్ల అంతర్ముఖ కృషికి నుల్మించే మానవుడే కనిపించడం మానవుణ్ణి పరిగ్గా అర్థం చేసుకోవాలంటే ఇదో జీవరాశి లేక అనే దృష్టి సవలం విస్తే ప్రయోజనం లేదు మానవుని సుముగడకు ప్రధానమైన అంశాలకు అధిక ప్రాముఖ్యమివ్వాలి

"అంతర్ముఖ దృష్టితో చేసే జిజ్ఞాస అనేది శాస్త్ర పరిశోధనలకు విరుద్ధమైనది కాదనడానికి అనేక నిదర్శనాలున్నవి మన "వేదాంతజ్ఞానం" అనేది పరమార్థమైన వాస్తవాన్ని సులభ గ్రాహ్యం చేస్తుంది"

ఉపనిషత్తులలో ప్రత్యేక పరిశోధన

ఉపనిషత్తులు, వేదాంత జ్ఞానములలో శాస్త్రజ్ఞానం పుష్కలంగా ఉన్నది కనుక తత్వశాస్త్ర అధ్యాపకులు వాటి విషయమై ప్రత్యేక పరిశోధనలు చెయ్యాలని న్యాయప్రధాన గవర్నరు డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు సభా వేదికలో మాట్లాడుతూ సూచించారు.

ఈనాటి ప్రపంచంలో తాత్విక జిజ్ఞాస అనేది ప్రజల జీవితంలో చొచ్చుకుపోవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని పత్రికలకు స్వాగతం చెబుతూ నాగపూర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు పండిత మంజులాల్ త్యాగి అన్నారు ఆయన ఇంకా ఇట్లా చెప్పారు

"ఆర్థికాభ్యున్నతికి కృషి చెయ్యాలనే యాతనలో, ఉత్పాదితనయం కారణంగా మన సంస్కృతికి ప్రధానమైన సంప్రదాయసిద్ధమైన తాత్విక దృష్టిని విస్మరించరాదు ఈనాడు పరిపాలనానిర్వహణ అధికారులగా వ్యవహరిస్తున్నవారు నిష్కర్షగా మన సంప్రదాయాలకు అనుగుణమైన తాత్వికదృష్టితో అణువణువూ, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణసంఘం వంటి వాటిని పరిశీలిస్తే వారి ప్రస్తుతి పైఖరి పూర్తిగా మారిపోగలదని చెప్పటానికి సాహసిస్తున్నాను"

డాక్టరు మహాదేవన్ అధ్యక్షోపన్యాసంలో తాత్విక-చింతనపై చేసిన సమీక్ష సత్యాన్వేషణ పొగించేవారందరికీ ప్రోత్సాహ మివ్వగలదని వందన సమర్పణ చేస్తూ కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖామంత్రి హుమయూన్ కబీర్ ప్రశంసించారు

ఈ సభలకు రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, లోక్‌సభలోని తత్వజిజ్ఞాస మండలి అధ్యక్షుడు ఆచార్య లంబార్డీ, జపాన్ తత్వశాస్త్ర పేత్తల సంఘం మొదలైనవారు సందేశాలు పంపించారు

బ్రిటిష్ అకాడమీ ప్రతినిధి ఆచార్య లియన్‌రాత్, న్యూమెక్సికో విశ్వవిద్యాలయం ప్రతినిధి, బర్మా ప్రతినిధి, పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ ఎస్ ఎస్ అహమ్మద్ వంటి విదేశాల ప్రతినిధులు కూడా సభలలో పాల్గొంటున్నారు

'అసాధారణం'

న్యూఢిల్లీ, డిసెంబరు 22: మదరాసు రాష్ట్రంలో ఇటీవల చాలా నష్టం కలిగించిన తుఫానుకు పోయిట్ రష్యాలో అణ్వస్త్రాల ప్రేల్చుటయే కారణమనటం చాలా 'అసాధారణమైన' విషయం అని ప్రధానమంత్రి పార్లమెంటులో అన్నారు

అందువల్లనే ఈ తుఫాను వచ్చిందని మదరాసు మరమ్మతు ఇలాఖా మంత్రి అన్నట్లు ఎవరో తెలపగా ప్రధాని ఈమాట అన్నారు

పండితుల వేతనాలు

గుంటూరు మండల పరిషత్తు విజ్ఞప్తి

తెనాలి, డిసెంబరు 21 సంస్కృతం, తెలుగు భాషలలో సమాన ప్రాధాన్యం కలిగి శిక్షణ పొందిన ఉభయ భాషా ప్రవీణ (ఎ) పండితులకు కూడా తదితరులకు ఇస్తున్న 8 సంవత్సరాల అడ్వాన్సు అభివృద్ధి వేతనాలు ఇవ్వాలని పలికిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ యీ నెల 18 వ తేదీన జరిగిన సమావేశంలో గుంటూరుమండలాలో పాధ్యాయ పండిత పరిషత్తు తీర్మానించాడు సుంకర వెంకటరత్నంగారు అధ్యక్షత వహించారు

తెలుగు బోధించే ఆంధ్రకళాశాల విద్యాప్రవీణ పండితులకు ఇచ్చిన పట్టే సంస్కృత భాష బోధించే ఆంధ్రకళాశాల భాషా ప్రవీణులకు ఇవ్వాలని మరొక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఓరియంటల్ డిగ్రీఉన్న పండితులలో ఉత్తమ శ్రేణిలో కృతార్థులైన వారికి మామూలుగా ఇచ్చే సేవాభివృద్ధి వేతనంకాక అదనంగా 'ఇంక్రిమెంట్' ఇవ్వవలసిందిగా అధ్యర్థించారు

మద్రాసు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు విశ్వనాథ్ 'బి' 'డి' యోగ్యతలున్న పండితులు హయర్ ఫారములకు తెలుగు బోధించరాదనే పద్ధతిని అనుసరించవద్దని ప్రభుత్వానికి సూచించారు ఈ తీర్మానాలను ప్రభుత్వానికి స్వయంగా అందచేసే అధికారం కార్యదర్శి అరమండ్లి వెంకయ్యగారికి ఇచ్చారు మరి ఇద్దరు పండితులు సహకారం తీసుకునే అధికారం కూడా కార్యదర్శికి ఇచ్చారు

దేవుళ్లతో రాజకీయ పార్టీల పోలిక

హైదరాబాదు, డిసెంబరు 20 మాతర సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నిన్న ఇక్కడ మాటాడుతూ భారత ప్రజా సోషలిస్టు పార్టీని, రామరాజ్య పరిషత్తును, భారత కమ్యూనిస్టుపార్టీని, వరుసగా శ్రీ రాముని తోను, శ్రీ కృష్ణుని తోను, శివునితోను పోల్చారు

స్థానిక కల్పనా సమాజ్ ఆధ్వర్యాన రెడ్డి హాస్టలులో "శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శివుడు" గూర్చి ఉపన్యసిస్తూ, పురాణపురుషులైన వీరి వ్యక్తిత్వాలతో నేటియుగంలో కూడా ప్రజలు ప్రేరణపొంది, సత్పవర్తనాలను పొందవచ్చునని డాక్టర్ లోహియా అన్నారు

శ్రీరాముని వ్యక్తిత్వంనిండా శాంతి, నిష్ఠ, నిగ్రహం కలవనీ, శ్రీకృష్ణుడు సమయోచితంగా వ్యవహరించడమే విధానంగా పెట్టుకున్నవాడనీ, కార్యకారణాలను లక్ష్యంచేయక వ్యవహరించే ఊహాత్మక శాశ్వతవ్యక్తి శివుడనీ డాక్టర్ లోహియా వర్ణించారు

ఈ ముగ్గురి వ్యక్తిత్వాలపై అవగాహనగా సమగ్రమైన వ్యాఖ్యానంచేస్తూ రాముని సోషలిస్టుపార్టీతోను, కృష్ణుని తోను శివునిలిక్యూనిస్టు పార్టీతోను పోల్చారు రాముడుతిపబోధార్యంతో ఉదాత్తతతోను, కృష్ణుడు తన సమయోచిత, నిజ్ఞతలతోను, శివుడు తన అనంత శక్తి సంపన్నతతోను, చేరి ఏకముఖంగా వ్యవహరిస్తే, ప్రజలు సత్పవర్తనాలను అనుసరించగలుగుతారని డాక్టర్ లోహియా అన్నారు

అధ్యక్షత వహించిన శ్రీ ముండి జగన్నాథం, తమతోలిపలుకల్లో, ప్రాచీన ధర్మాలను పాటిస్తూ నేటి ఆధునాతన జాగరూకతలో ఎట్లా జీవితం గడపాలో స్పష్టం గాలేక ఇప్పటి యువజనులు తికమక పడుతున్నారనీ, డాక్టర్ లోహియా ఈ విషయమై సరియైన దారిచూపాలనీ అన్నారు

పాక్-ఆఫ్ఘన్ సమస్యల పరిష్కారానికి మార్గం

రాయబారాలేనని అమెరికా వైదేశిక శాఖోద్యోగి సలహా

వాషింగ్టన్, డిసెంబరు 21: పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు తమ సరిహద్దు సమస్యలను చర్చలద్వారా పరిష్కరించుకోగలవని అమెరికా ఆశిస్తున్నది అని అమెరికా విదేశాంగ శాఖోద్యోగి లింకన్ వైట్ ఇవాళ తెలిపారు

ఉభయ దేశాలతో మిత్రదేశంగా అమెరికా తన ఆశయ ప్రకటిస్తున్నదని వారన్నారు - అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు, ఆఫ్ఘన్ రాజుకు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలోని అంశాలను తెలపడానికి లింకన్ వైట్ నిరాకరించారు

ఉభయదేశాల మధ్యా అమెరికా మధ్యవర్తిత్వం వహించుతుందా అనే ప్రశ్నకు సమాధానమివ్వడానికి నిరాకరించారు ఇదివరలో ఈరెండు దేశాలకూ సలహా ఇచ్చినట్లే ఇప్పుడూ ఇస్తున్నారే కాని, రష్యన్ నాయకులు ఆఫ్ఘనిస్తాన్ పెల్లినందువల్ల పని కట్టుకుని ఇప్పుడు ప్రత్యేకం చెప్పడంలేదన్నారు

పోనీ ఆరెండు దేశాలమధ్య చర్చలకైనా ఫలాని అంశాలకే విషయంపై సమాధానం కలిగేలాగున కనబడుతున్నదా అని ప్రశ్నిస్తే, లింకన్ వైట్ జవాబివ్వలేదు

ఫక్తూన్ సమస్యపై చర్చ వీల్లేదని కరాచీ

కరాచీ, డిసెంబరు 21 ఫక్తూనిస్తాన్ విషయం తప్ప, మరే సమస్య గురించైనా పాక్ ఆఫ్ఘనిస్తాన్, ఫక్తూనిస్తాన్‌సమస్య విభేదాలను పరిష్కరించడానికి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ మధ్యవర్తిత్వం తమకు సమ్మతమేనని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకరు ప్రకటించారు

ఫక్తూనిస్తాన్ సమస్యను పాకిస్తాన్ పరిహరించ సమస్యగా పరిగణించడం లేదట పాకిస్తాన్‌పట్ల ఆఫ్ఘనిస్తాన్ విరోధభావాన్ని మానుకోడానికి అమెరికా అధ్యక్షుడు ప్రయత్నంచేస్తే పాకిస్తాన్ సంతోషిస్తుందిట ఆఫ్ఘనిస్తాన్‌కు కావలిస్తే మరికొన్ని వ్యాపార కార్యాలయాలిచ్చే విషయం ఆలోచించడానికి పాకిస్తాన్ సమ్మతిస్తుందని ఆ ఉద్యోగి అన్నారు.

సామాన్య భాషగా హిందీ యోగ్యత

కర్నూలు స్వాగత సభలో శ్రీ బి. జి. ఖేర్ అభిభాషణ

భిన్నత్వంలో ఏకత్వ సాధనకు మార్గం

కర్నూలు, డిసెంబరు 22 "భిన్నత్వంలో ఏకత్వం సాధించడానికి అందరికీ వర్తించే ఒక సామాన్య భాష వుండటం అవసరం ఈ విషయంలో దూరదృష్టితో హిందీ ప్రచారాన్ని ప్రారంభించి మార్గం చూపించే వున్నారు," అని అధికార భాషా విచారణసంఘ అధ్యక్షులు శ్రీ బి జి ఖేర్ నిన్న పురపాలకోన్నతి పాఠశాల ఆవరణలో హిందీ ప్రచార సంఘం, హిందీ ప్రేమిమండలి, ప్రచారక విశారద విద్యాలయాల అధ్యర్థనమీద ఏర్పాటయిన సన్మానసభలో ప్రసంగిస్తూ అన్నారు

శ్రీ బాలచంద్ర ఆప్టే హిందీలోను, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య తెలుగులోను స్వాగత పత్రాలు సమర్పించారు "దక్షిణ భారత హిందీ ప్రచారసభ, ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘం, హిందీ ప్రచారక కార్యకర్తల కృషిఫలితంగా మూడు 10 లక్షలమంది ఆంధ్రులు హిందీ నేర్చుకున్నారు ఆంధ్రలో నేడు 1000 కేంద్రాలలో 3 వేలకుమించి హిందీ అధ్యాపకులు పనిచేస్తున్నారు అనేక ముఖ్య ప్రదేశాలలో ప్రేమిమండలులు పెలసి స్థానిక ప్రముఖుల ఆదరాభిమానాలతో ప్రచారం కొనసాగిస్తున్నాయి ప్రథమ ప్రణాళిక ఆఖరులో ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఆర్థిక సహాయం మంజూరుచేయబడింది కాని సహాయాన్ని సంపూర్ణంగా వినియోగించుకోలేకపోయాం ద్వితీయ ప్రణాళికలో నైనా ప్రభుత్వ ఆర్థికసహాయం సకాలంలో లభించగలదనిఆశిస్తున్నాం" అని స్వాగత పత్రంలో పేర్కొన్నారు సభకు శ్రీ కొమాండూరి కేశవాచారి అధ్యక్షత వహించారు.

శ్రీ ఖేర్ సలహా

శ్రీ బి జి ఖేర్ సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ యిలా అన్నారు

"భారతం భిన్నభాషలకు, మతాలకు, కులాలకు నెలవు భిన్నభాషల వారికి ఒక సామాన్యభాషను ఏర్పాటు చేయుట అవసరం. ఈ విషయాన్ని గుర్తించే మహాత్మాగాంధీ మనకొక మార్గం చూపించారు భిన్నధర్మాలు, వర్గాలు, భాషలు, కూటాలతో వారందరినీ సంఘటిత పరచాలని వారిలో రాష్ట్రీయభావం పెంపొందించవలసిన అవసరాన్ని గుర్తించారు అందువల్లనే 1918 లోనే ఒక ధ్యేయం చూపించారు. ఆర్థిక సామాజిక వ్యవస్థల మార్పులకు సర్వోదయం రచనాత్మక కార్యక్రమం చూపించారు. సర్వోదయం ఉన్నతమైన ఆదర్శం అది ప్రపంచానికి ఒక సందేశం సమాజ పరివర్తనలో, భాషకుగల ప్రాధాన్యం గమనించాలి ఎవరికైనా జాలుం పెయ్యవలసిన లేదు దక్షిణ భారత హిందీ ప్రచారసభ చాలా ప్రశంసనీయమైన పని చేసింది మాతృభాష సంస్కృతమైన వారందరికీ హిందీ నేర్పుకోవడం లేక సామాన్యభాషకోసం 80 సంవత్సరాల నుంచి కృషి జరుగుతోంది దానికి ఏపేరయినా పెట్టండి దానికి పేచీ అనవసరం మనకు కొద్ది భాగం రాష్ట్రం పరిపూర్ణంగా పున్నది రాజ్యాంగం 15 వ సంవత్సరాలలో హిందీకే అనుమతి జరపాలని నిర్దేశిస్తున్నది ఎల్లకాలం పరిపాలన ఇంగ్లీషులోనే జరగాలా? పరిపాలన ఎట్లా జరగాలని ఆలోచించేందుకు రాష్ట్రపతి వివిధ భాషా పండితులతో కూడిన యీ సంఘాన్ని నియమించారు వారు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు. మాకు స్వాగతమిచ్చి సన్మానించి నందుకు మరొకసారి కృతజ్ఞత తెలియజేస్తున్నాను రాష్ట్ర సేవచేయుటకు హిందీ ఒక సాధనం అది మీద్వారా వున్నది దానిని పద్వినియోగం చేయగలరని ఆశిస్తున్నాను"

సభ్యులందరినీ సదస్యులకు పరిచయం చేసిన తెలుగాత శ్రీ కోట్ల బ్రహ్మయ్య వందనమర్పించారు

సింగపూర్ రాజకీయ భవిష్యత్తు

అధివేశ ప్రతిపత్తికి కృషి

కరాచీ, డిసెంబరు 21. సింగపూర్‌కు అధివేశ ప్రతిపత్తిని సాధించడంలో పొరుగు దేశాలు, కామన్వెల్తు దేశాల సహాయాన్ని ఆశించనున్నట్లు సింగపూర్ ప్రధాని లీవిడ్ బార్నల్ ఇక్కడ ప్రకటించాడు

సింగపూర్ ప్రధాని అంతకన్నా లో బ్రిటిష్ ప్రభుత్వంతో సమాలోచనలు జరిపి స్వదేశం తిరిగి వెడుతూ దారిలో దిగారు

లండన్ సమాలోచనలు ఫలించినట్లు లేబర్ మంత్రుల ఇక్కడ చెప్పారు.

సంపాదకునకు లేఖలు

ఈనాంభూముల సంస్కరణ

ఆర్యా, ఆంధ్రప్రభుత్వం సంకల్పించిన చిన్నచిన్న ఈనాముల సంస్కరణ బిల్లువల్ల భూములమీద వచ్చేఆదాయమే జీవనాధారంగాగల అనేక కుటుంబాలకు చాలాసమస్యలు కలుగనున్నవి వితంతువులు, పిల్లలు చాలాఇబ్బంది పడవలసి వస్తుంది

ఒకవర్గాన్ని ఈవిధంగా సమర్థించి మరొకవర్గాన్ని పీడించడం న్యాయం కాదు యీనాందారులు దిక్కూలేని భావించడం పొరపాటు ఇదే సరయిన పద్ధతి అయితే వందలాదిఎకరాలభూమి చేతులో ఉంచుకుని రైతుగా వ్యవహరించేవారందరు మా దాన పత్రాలే కావాలి ఇదేవిధంగా తాము ఉండడానికి సరిపోగా ఇంకా మిగిలిన ఇళ్ళను ఇతరులకు అద్దెలకు ఇచ్చే వారి సంగతి ఏమిటి?

పాలుభాగం పద్ధతిలోఉన్నభూముల సందర్శనంలో కవులుదార్లకు చట్టంలోని నిర్వచనం వర్తించదు ప్రతి వ్యక్తి సాంతంగా సేద్యంచేసుకొనగల భూమిని అతని ఆధీనంలోఉంచి మిగతాభూమిని ప్రభుత్వం తీసుకొనడం కొంత సరైన న్యాయం అంతేగాని పేద ఈనాందారులకుకూడా ఇటువంటి చట్టాలను వర్తింపచెయ్యడం అన్యాయం

మద్రాసు: ఎస్ కె రంగాచారి.

* * *

నర్సారావుపేట నాటకశాల

ఆర్యా, 19-12-55 తేదీ 'ఆంధ్రపత్రిక'లో 2 వ పుటలో ప్రకటించబడిన 'నర్సారావుపేట' వార్త అసందర్భముగా నున్నది ఏబది సంవత్సరముల క్రింద ఇక్కడ నిర్మింపబడిన 'ఇన్డోరియా నాటకశాల' పరోపకార్థమై శ్రీ కనకలింగేశ్వరావుగారు చిత్రపటీయం ప్రకటించినారు నూతనముగా కళామందిరం నిర్మించే ఉద్దేశం ఎవరికీ లేదు శ్రీ పడింపల్లి వెంకట అప్పారావు పంతులు, అడ్వకేటు, నాటకశాల కార్యదర్శి అన్ని వ్యవహారములు చాలా నిర్వహిస్తున్నారు నేను చేయుయాత్రలు మరులు చేసిన మాటగాని, నేనే నూతన కళాకేంద్రానికి కృషి చేస్తున్నా నను మాటగాని జాస్తవము కాదు

కో రామకోటేశ్వరరావు,

నేపాల్‌రాజుకు నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21: నేపాల్ పురోభివృద్ధికి భారతదేశం తప్పక సహాయం చెయ్యగలదని నేపాల్ మహారాజుకు ప్రధాని నెహ్రూ సందేశంపంపారు

'వలస వాదుల వైఖరి బయటపెట్టాం'

శ్రీ క్రుష్చేవ్ అభిభాషణ

ఆఫ్ఘనిస్థాన్, బర్మా, భారతదేశాలు ఇప్పుడు తమ మిత్రరాజ్యాలని ప్రకటన

మాస్కో, డిసెంబరు 21: "శాంతి సాధనకై మనం పాగిస్తున్న సమరంలో భారతదేశం, బర్మా, ఆఫ్ఘనిస్థాన్‌లు ఇప్పుడు మనమిత్రులు" అని నెలరోజులుపైగా ఈ మూడు ఆసియాదేశాలూ పర్యటించి నేటికి మాస్కో తిరిగి చేరుతున్న రష్యన్ నాయకవర్గంలో శ్రీ క్రుష్చేవ్ మాస్కో విమానాశ్రయంలో ప్రకటించారు

తమ ఆసియా పర్యటనవల్ల సోవియట్ రష్యాతో భారతదేశం, బర్మా, ఆఫ్ఘనిస్థాన్‌లకు మైత్రి, తోడ్పాటు లభ్యమైనవని శ్రీ బుల్గానిన్, శ్రీ క్రుష్చేవ్ రష్యన్ ప్రజలకు తెలియచేశారు.

శ్రీ క్రుష్చేవ్ ఆసియాలో ఇచ్చిన కొన్ని ఉపన్యాసాలు కొన్ని పాశ్చాత్య పత్రికలకు, రాజకీయ నాయకులకు ముఖ్యంగా బ్రిటన్‌లో కొందరికి-తు చించలేదని శ్రీ బుల్గానిన్ అన్నారు. "భారతదేశం, బర్మా, ఆఫ్ఘనిస్థాన్‌లలో మనమైత్రి వారికి రుచించలేదు. కాని ఫరవ

బీదర్ జిల్లాను విభజించాలి

లోక్‌సభ చర్చలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 21: లోక్‌సభ నేడు భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ జరిపింది. ఈ చర్చలో పాల్గొన్న సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. (వారి ప్రసంగాన్ని వేరే ప్రచురించటమైంది)

పిమ్మట శ్రీ పి. శివరావు (కాంగ్రెస్, మద్రాసు) భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లుపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. డాక్టర్ సేనాధిపతి పట్నాయక్ (పశ్చిమ బెంగాల్) రసాయన ఉదహరిస్తూ భాషా రాష్ట్రాలు ఏర్పడటం సమంజసమే అన్నారు. బెంగాలీ భాష మాట్లాడే వారున్న కొన్ని కొండ ప్రాంతాలను బీహార్, అస్సాములలో చేర్చాలని భాషాలీల సంఘం చేసిన విజ్ఞప్తులను విమర్శించి, సమగ్రదృష్టితో పశ్చిమ బెంగాలను బలపరిచేలా చేయాలన్నారు. శ్రీ జోగేశ్వర్‌సింగ్ (కాంగ్రెస్, మణిపూర్) భాషాలీల సంఘం మణిపూర్ అస్సాంలో కలిసిపోవాలనటం ద్వారా అక్కడి ప్రజలకు చాలా అన్యాయం చేసిందన్నారు. త్రిపుర, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ మొదలైన సరిహద్దు ప్రాంతాలలో ప్రజాప్రతినిధుల ప్రభుత్వం ఉండటం అవసరమనీ, కేంద్ర భద్రతేతర జనరంజకమనీ వుండవచ్చునని అన్నారు. శ్రీ కె. ఎ. జాకోబ్‌పిళ్లై మీనాక్షి (స్వతంత్రుడు) ప్రధానమంత్రి చేసిన ప్రాంతీయ సమాఖ్య సూచనను బలపరిచారు. తమిళనాడులోని సలయాళ ప్రాంతాలు కేరళకు రావాలన్నారు. శ్రీ పి. సుబ్బయ్య (కాంగ్రెస్-తిరుచ్చి) పరిహద్దు తగాదాలను ప్రజలతో సంప్రదించి పరిష్కరించాలన్నారు. శ్రీ కిషన్‌లాల్ యాదవ్ (ఆర్ ఎస్ పి, తిరుచ్చి) తిరుచ్చి జిల్లా భాగం కేరళలోనే వుండాలన్నారు. బొంబాయి రాజధానిగా సంయుక్త మహారాష్ట్ర ఏర్పడాలన్నారు. శ్రీ కాకి బాలకృష్ణారెడ్డి (తెలంగాణా ఆంధ్రతో చేరినందుకు మీకు గానీ, ఆంధ్రకుగానీ ఎట్టి నష్టము లేకపోగా కలుగుతుందనుకొంటే సమస్య అనేక రూపాల్లో, బాధదాయకంగా పరిణమిస్తుందని గూడా ధేబర్ హెచ్చరించారు.

"తెలంగాణా ఒక్కటే సమస్య గాదు"

"ఒక్క తెలంగాణా సమస్యేకాదు, దేశపు మొత్తం సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ఉన్నది. దేశభద్రతా భాగ్యదయాకీ, ఏకీ ప్రజాశ్రేయస్సు సూర్చిగలుగుతుందో అదేంగానున్న సమస్యలను పరిష్కరించడం విధిగా భావిస్తున్నాము. మీ సహకారానికి ధన్యవాదాలు" అని శ్రీ ధేబర్ భాషాపేట స్టేషన్‌లో తనను దర్శించడానికి వచ్చిన వారితో 300 మందికి సందేశమిచ్చారు

భాషాపేట జంక్షన్‌లో హ్యాండ్ మైక్‌ద్వారా "తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం" గా ఏర్పడాలని కోరికను వెల్లడించారు. కొందరు 20 నిండ్ల ప్రతినిధులుగా సమావేశమై సమర్పించారు. సమర్పించిన "విశాలాంధ్ర కావాలని" సమావేశమై సమర్పించారు.

శ్రీ ధేబర్, ప్రతినిధుల అభిప్రాయాలను, ఉభయ పక్షాల వాదనలను శాంతంగా విన్నారు

తనసంగతేమిటంటే అయన ఇంకా ఇలా అన్నారు:

"ప్రజాతంత్ర రాజ్యాంగంలో ప్రజాభిప్రాయము ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వ్యవహరించటం జరుగుతుంది దేశపౌరులు జాతీయ సమైక్యతను పెంపొందించుకొని సహకారదృష్టితో వ్యవహరించటం అత్యవసరం రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరణ విషయంలో అనేక వాదోపవాదాలు జరిగాయి అయితే వానిలో మంచిని స్వీకరించి చెడును త్యజిస్తాం. ఏది మంచి, ఏది చెడు అన్నది శ్రేయః కాముకులు వాయకులపై ఉంటటం అవసరం" అన్నారు శ్రీ ధేబర్

"తాడు మనదేశానికి వచ్చే విదేశీయ ప్రముఖులు మన అంతర్కలహాలను గాక జీవిత వ్యవస్థను, విజయవంతమైన మన విదేశాంగ విధానాన్ని చూడాలిగాని తంగా వివిధ

సంస్కృతభాష:

వ్యతిరేక భావాల పరామర్శ

"గృహస్థ"

వ్యతిరేకత అనేది ఒక దృక్పథంగా విధానంగా పరిణమించినప్పుడు క్రమేణా ఒక క్రమబద్ధంలో వికసించబడు చిక్కటి పోకడ విషయాన్ని పూర్తిగా గ్రహించటం బహుళ, దానిని ఇట్టే తూర్పార జల్లేయటం అలవాటు అవుతుంది. తత్ఫలితంగా వికసుపోయిన మనస్సు తప్పనిసరిగా కొంత కటువుతనాన్ని అలవరచు కుంటుంది లోపలనేకి ఎప్పుడూ కైటనే గోడ కిస్తోంది అనే ఒరవడి మూలంగా, లోపాల సొంచే దానిమీదులో కూడా లోపం పుందవత్సు నేమో అనే జంకు కూడా కలగదు దీనికి, సుపలివాళ్ల గోణుగుడు స్వభావానికి చాలా పోలిక వుంది

ఒకానొకప్పుడు మనకేకానికి సంబంధించని ఏవిషయాన్నైనా ఎదిరించే ప్రవృత్తి కాగా క్రమవారంలోఉంటేది మనది కానిదల్లా మ్లేచ్ఛం, చెడుఅనే ధోరణి వికసుకోపోయింది దీనికి కర్మశాస్త్రం: మిగతా వారందరికన్న మనం అన్నివిధాలా చాలా గొప్ప వాళ్లం అనే అహంభావం దాని విపరీత ఫలితాలు చరిత్రకు కావలసినంత కాలక్షేపం మనవి నిర్మాణంలో ఉన్న లోపాలను అవరాగా తీసుకొని ఇతరులు మనకు అన్నివిధాల హులద్రోస్తున్నా, ఇంకా మనం అప్పటికీ కళ్లు తెరుచుకోకపోయాం అనాటి ఆచారవ్యవహారాలు మాత్రమే కాదు. పతనకారణం కాదు ఆ దృక్పథం ముఖ్యకారణం కనబడే వస్తువులో సత్యాన్ని గ్రహించడంకాదనే, దాన్ని త్రోసిరాజనటం

ఈ దృక్పథమే ఒకవిధంగా ఇప్పుడు గోదరిస్తోంది అయితే ఆనాటి ఆచార వ్యవహారాలను పూర్తిగా ఖండించేవారి లోనే ఇది కనబడటం కైక్ విరుద్ధంగా తోచవచ్చు ఆనాటిదంతా ఛాందసం, మూఢత్వం, అంధవిశ్వాసం పరే కాని అలా అన్నంత మాత్రాన, విజ్ఞానం, వివేకం, పరిశీలన మనకు ఉన్నాయి అనటానికి వీలులేదు ఒక పనికిమాలిన దృక్పథాన్ని పాత ఆచార త్యాగంతో కాలేకాదు, కొత్తరీతులూ అనుసరించవచ్చు పూర్వగమన తిరోగమనాలు కేవల ఆచారాల మార్పుపై కాదు, ఈ దృక్పథంలో మార్పుపై ఆధారపడి వుంటయ్ కాబట్టే కైటికి స్థూలంగా కొట్టబడుతూ కనబడే రీతులను మార్చినంత మాత్రాన, నిజమైన పురోగమనం ప్రాప్తించటం లేదు అందుకే అన్ని ఉద్యమాలు రంగాల్లో మనం కొంతకాలం క్షేపమూ కావలసినంతా జరిగాక, ఉద్రేక పారవశ్యాలు ఉడిగాక, విపరీతమైన అలసట, నిస్పృహ జారి పడ్డాయ్ ఎంతో జరిగి శక్తిం వీడు, బంజరు, పెట్టు, చేను, మోడుమారు పరిక్షేత్రం కాని పల్లీ మెంతకాక్తురూ నే ఉంటయ్-చివరకు

ఆనాటికన్న ఈనాడు మనం చాలా ముందుకే పోయాం అందుకు బాహ్యచిహ్నాలు మార్పు కేవలం గుర్తు దానికి లీజం అంతర దృక్పథంలో మార్పు విషయమపోయిన పాత యాపుగు మళ్లీ తప్పనిసరిగా ఘటించుకోకబట్టే, కొత్త విషయాలు, పాటిలోని సత్యాలు, పాత విషయాలు, పాటిలోని సత్యాలు ఇంకొక్కసారి దక్కగా, పృష్ఠంగా చూడగలుగుతున్నాం ఈ విషయాన్ని మరచిపోయి, మన దృక్పథాన్ని మరింత మరింత ఖచ్చితంగా రాతిమాదిరిగా తయారుచేసుకుంటే, మళ్లీ పాత పాట పాటుగానే కొత్తగా చేస్తూవుంటాం ఇంతేకాదు కేవలం

ఇక నేడు సంస్కృతభాష గురించి కొంతమంది చెప్పున్న మాటల్లో ఈ పాత దృక్పథమే కనబడుతోంది సంస్కృతభాషను తిరిగి బ్రాహ్మణ్యానికి తీసుకు రావాలని, అంటే ఆ భాషద్వారా ఆనాటిగా మనవ్యవహారం వ్యక్తంచేసుకొన్న వివిధ ఆలోచనలను, అభిప్రాయాలను, రసాన్ని పరిశీలన మళ్లీ ప్రజలమధ్యకు వికసింపజేయాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లు సంస్కృతంలోనే యావత్తూ వుంది ఇతరభాషల్లో, ఇతర దేశాల్లో మానవుడు సాధించినది సున్నా అనే ధోరణి ఎంత అవసరమో, హానికరమో వివరించ నక్కర్లేదు కాని మరొక ధోరణికూడా ఇంతగానే ఉంది సంస్కృతమని అనగానే వీరికి ఎంతో చిరాకు, తిమ్మర్లు కలుగుతాయ్ 'తిరోగమనం తిరగమనం' అని విలపిస్తారు సంస్కృతభాష అనగానే ప్రపంచంలోని అవర్ణకాలన్నిటికి అది ఆలవాలమనే భావంతో గల్లంతువడతారు సహగమనం, బాల్య వివాహం, వర్ణాశ్రమకుల వ్యవస్థలు, జడధారులు వగైరా పాపాలన్నిటికి కైరవుడు సంస్కృతం అని వీరు భయపడతారు మతిలేకుండా మాట్లాడేవారూ ఇదే భయంతో కంపిస్తూ, సంస్కృతాన్ని మనం నిర్బంధంగా బోధించకపోతే అంటారు వీరికి సంస్కృతంలోని సంపద తెలుగు కాబట్టే పైవారిలాగే వీరు సంస్కృత మంటే నేతల్లకిందులు కాదు వీరి వ్యతిరేకతల్లా నిర్బంధం విషయం గురించే ఇదంతా పెద్దవిషయం కాదు నిజానికి నిర్బంధంవల్ల మంచి కన్న చెడే ఎక్కువ అని చాలామంది గుర్తిస్తున్నారు. అయితే వీరు నిర్బంధాన్ని ఈఒక్కవిషయంలోనే వ్యతిరేకిస్తున్నారు. పిల్లవాడి జీవితాన్ని తెల్లవారిలేస్తే, ఎన్ని నిర్బంధాలు వలివేసులిమి చేస్తున్నవో కూడా పరిశీలించి, వాటి నిర్మూలనానికికూడా తోడ్పడితే వీరు పిల్లలకు యింకెక్కువ నిజమైన మేలు చేసినవారవుతారు

మరి ఇహ సంస్కృతం అంటేనే శివాలెత్తేవారి సంగతి చూద్దాం సంస్కృతంలోని మంచి చెడులు, ఔన్నత్యము, ఛాందసము పునరుక్తి చేయనక్కరలేదు దాన్ని భాషగానే ఎంచాలి మన మివ్వాళ యిరవయ్యవ శతాబ్దపు రెండవభాగంలో సరికొత్తగా ప్రపంచంలో నిలబడినట్టు భావించుకొనడంకన్న అశాస్త్రీయ దృక్పథం లేదు మన ప్రతి ఒక్కరిలో యుగయుగాల మానవజీవిత దాని తప్పొప్పులతో, మంచిచెడులతో, అందరందాలతో, వికార వైపరీత్యాలతో, వీటిని వెలుగులతో ప్రవహిస్తోంది జీవిత వృక్షానికి వేళ్లు అయాకాల స్థలాల్లోనే పోసుకొనివేళ్లు ఒక్క ప్రాంతం, ఒక్కదేశం, ఒక్కకాలంకాదు, విశ్వం యావత్తూ వ్యక్తిలో స్పందిస్తోంది ఈ స్పందపు ఫలితమే సువ్వూ, నేను అ స్పందాన్ని అర్థంచేసుకొనకుండా — నీవ్వీకరించటమూ కాదు, తిరస్కరించటమూ కాదు—వ్యక్తిత్వాన్ని స్వతంత్రంగా నిలబెట్టుకోవాలనుకోటం ఉనికికివిరుద్ధం ఉనికిని అర్థంచేసుకొనటమే స్వాతంత్ర్యం అర్థంచేసుకొనక పోవటమే పరాధీనత ఆలోచనప్పుడు సంస్కృతమనగానే జనుప్పకలిగి వంకగా బాధపడటం అవసరమేగాక, అనర్థకం కూడా సంస్కృతం ప్రాచీనభాష మధ్యలో దానివ్యాప్తి తగ్గింది యితర భాషలు పైకచ్చిన వయ్యే ఇందులో విచారపడవలసిందీ లేదు. సంతోషించవలసిందీ లేదు కాని ఆయా యుగాల్లో మనదేశంలో మనుష్యుడు యే విధంగా ప్రకృతిని గురించి, తన మను గురించి, తోటివీపుల గురించి పిటన్నిటి మూలముగా తనలోకలిగే హావభావాలు గురించి ఏమి ఆలోచించాడో తెలుసుకోవటం కాలక్షేపానికికాదు, జ్ఞానానికి అవసరం

పరిణామంలో మానవుడి విశిష్టతను, అతని ప్రత్యేక జాగ్రానికి ముందుగా దారితీసిన అంశం-భాష-ఇది ఏ ఒక్క దేశానికి, జాతికి పరిమితమై యుండదేమ అనాగరిక జాతులన్నిటికి భాష అన్నది ఈ భాష అనే అక్షరంలో మనవ మనుగడ్డాని, అంటే మనకు మనం, యానుకో గలుగుతాం దాన్ని నిర్లక్ష్యం చేస్తే, మన కళ్లకు మాయ తగ్గుతుంది. సంకుచిత దృక్పథం సిద్ధిస్తుంది కాకాలిక దృష్టిమటుకే లభిస్తుంది.

సంస్కృతం ద్వారా తమను తాము వ్యక్తం చేసుకొన్నవారు మనకు సీయులైయుండి యుండవచ్చు; కాకపోవచ్చు వారి వాక్కులు పవిత్రములు కావచ్చు కాకపోవచ్చు ఈ వ్యంద్యాలు మన మన తూకాలబట్టి మొగ్గు తూగుతయ్ కానీ అభావమద్వారా ప్రవహించిన సంస్కృతిని అర్థం చేసుకొనటం విశేషం నీ చుట్టూ ప్రజలతో మెసలేసుకొని వున్నది నీ జీవితం వారిని సరిగా అర్థం చేసుకోకపోతే, వారిలో సరిగా మెలగలేవు నీ బలుకోడమని వారంతా నీ సమూహా ప్రకారం జీవించరు వాళ్లు, 'నువ్వుకూడా తెలిసో, తెలియకో ఆ ఆవాది ఆలోచనల ప్రభావంతోనే జీవిస్తున్నారు అలాగే మిగతా దేశాల్లోని ప్రజలను అర్థం చేసుకొంటేనే, దేశాలమధ్య మైత్రి సాధ్యం అందుకు వారి భావన, సభ్యతపెంచక తప్పదు,

కాబట్టి సంస్కృతం అనగానే తిరోగమనం అని భయపడకుండు. పాత భాషను నేర్చుకొనకపోతే, బుద్ధుని బోధ, విచారణ ఎవరికి తెలిసేది? ఎక్కడెక్కడి జ్ఞాన అజ్ఞాన భావనలను నేర్చుకోవటంలో విపరీతంగా ఆసక్తియాపే పాశ్చాత్య బుద్ధిమంతుల పట్టుదలను కాకపోయినా, దృక్పథాన్నైనా అలవరుచుకొన్నప్పుడే మనకు ఈ విశ్వం భాగోళికంగా కేకాక, మానవజాతి దృష్ట్యా కూడా అర్థం అవుతుంది.

ఇంక కొంతమంది సంస్కృతాన్ని, ఆంగ్లభాషను తైలధారాన్ని కల్పిస్తారు మూడవ పటుంబంలోని అధిక సంఖ్యాకులు, అధిక సంస్కృతులు జీవితాన్ని ఎలా పరిశీలించి చూపాయంటే తెలుసుకొనటానికి, ఆంగ్లభాష అత్యవసరం కాబట్టి సంస్కృతాన్ని అభిమానించటమంటే ఆంగ్లభాషను తిరస్కరించటంకాదు; కాకూడదు. చరిత్రకారులు చరిత్ర ప్రారంభానికి సుస్తుగా ఎంచుకొన్న కాలానికి శతాబ్దాల పూర్వంగా భారతీయులు విద్యాన్ని గురించి ఎలా తలపోశారో తెలుసుకోవటానికి సంస్కృతం, ముఖ్యంగా చరిత్ర చేరి కందటం ఆరంభించాక, ఇతర దేశాల్లో మానవుని గమనాన్ని అర్థం చేసుకోవటానికి ఆంగ్లం అవసరం. ఈ రెంటి సంబంధం కిటికీ తెరుకొన్న వాళ్లే, మనుష్యులు మానవపరిణామానికి ద్వజగలరు, అరవే పురోగామి

హిందీ పంజాబీలతో ఉర్దూకు సమస్థాయి

అంబాలా, డిసెంబరు 21 : హిందీ పంజాబీ భాషలతోపాటు మనూ ప్రతిపత్తి ఉర్దూ భాషకు గూడా ఇవ్వడానికి పంజాబ్ విశ్వవిద్యాలయం నిర్ణయించింది

దేశ విభజనానంతరం, విశ్వ విద్యాలయపు పాఠ్యక్రమంలో ఉర్దూ ప్రాముఖ్యం పోయిందని, అయితే యిప్పుడు, ఇంటర్, బి. ఎ పరీక్షలలో, విద్యార్థులు యిష్టమైతే ఉర్దూ చదువుటకు అవకాశం కల్పించబడింది ఉర్దూలో, ఎం ఏ పరీక్ష కూడా యేర్పాటు చేయబడింది, విశ్వ విద్యాలయ అధికార వివేదికలో తెలుపబడింది

శ్రీమతి సత్యవతీ దేవి గౌరవార్థం డా॥ రాధాకృష్ణన్ డిసెంబరు 17 నాడు విందునిచ్చారు (పై చిత్రాలు ప్రత్యేక విలేకరి శ్రీమతి సత్యవతీ దేవి తీసినవి)



కర్నూలులో రెడ్ క్రాస్ ఉత్సవాలలో ఏర్పాటుచేసిన వ్యవసాయ ప్రదర్శనం చక్కటి చిత్రాలను, మేలైన పండ్లను, జపాను వరి సాగుపద్ధతిని సచిత్రంగా ప్రదర్శించారు

కర్నూలు ఇస్లామియా అరబిక్ కళాశాల

నవజ్యోత్సవ సన్నాహాలు: ప్రత్యేక వైజ్ఞానిక ప్రదర్శనం

కర్నూలులోని ఇస్లామియా అరబిక్ కళాశాల 1896 లో ఒక చిన్న ఏకోపధ్యాయ సంస్థగా ప్రారంభమైంది దీన్ని ప్రారంభించి, నిర్వహించిన కృషి ద్వారా పెంచి పోషించిన ప్రముఖ వ్యక్తిగా రూపొందించిన ప్రతిష్ఠ కీర్తిశేషులైన మన్సూర్-ఉల్-ఉలేమా మౌలానా మహమ్మద్ సాహెబ్‌కు దక్కుతుంది భారత దేశంలోని పలు ప్రాంతాలనుంచి అనేక మంది విద్యార్థులువచ్చి విరివిద్దకుగ్రామం చేసి విద్య నభ్యసించారు. ఒక్క భారతదేశం నుంచే కాదు, ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్, సిరియా, పెర్షియా మొదలైన విదేశాలనుంచి కూడా పలువురు విద్యార్థులు విరివిద్దకు వచ్చి చదువు సంటుంటేవారు ఆ రోజులలో ఈ సంస్థ కాలాలకు మొత్తం ఖర్చు సొలుపలు రూ 475 లక్ష మించి వుండేదికాదు

మన్సూర్ ఉలేమా అర్ధ శతాబ్దిపాటు బహు ప్రేమతో పని చేసి సంస్థను సర్వతోముఖంగా అభివృద్ధి చేశారు 1948 లో వీరు మరణించేనాటికి ఇవన్నీ లైకేవేమ, ఇతర ఆస్తిపాస్తులైకే వేమ దాదాపు మూడు లక్షల కిమ్మతుచేసేవి వుండేవి ఇంకేకాదు, సంస్థ అభివృద్ధి కోసం సర్వస్వ త్యాగాన్నులను చేసి యోగించి పనిచేసే కొంత మంది నిస్వార్థ సేవకులను కూడా ఆయన తయారుచేసి ఇవ్వ గలిగారు. ఈ విధంగా ఈ సంస్థ స్వల్పకాలంలోనే ప్రస్తుత అత్యున్నత స్థితికి రాగలిగింది ఇప్పుడు ఘనకాలాలు, ఇతర ఆస్తులు కలిసి మొత్తం 15 లేక 20 లక్షలు ఖరీదు చేసేవి వున్నవి. దీని నిర్వహణకు సాలుకు మూడు లక్షల రూపాయలు వ్యయమవుతున్నది

బహుపరిమితమైన సౌకర్యాలతో చిన్న పాఠశాలగా ప్రారంభమైన ఈ సంస్థ యాజమాన్యాన్ని ఇప్పుడు ఆనేక ఉపసంస్థలు పని చేస్తున్నవి ఒక అరబిక్ కళాశాల వున్నది ఇదిగాక విద్యలో ఇది మద్రాసు విశ్వ విద్యాలయ ఆధ్యర్యాన పనిచేస్తుంటేది ఇప్పుడిది అఫ్జల్ ఉల్ ఉలేమా, మున్షీ ఇ-ఫజిల్, ఆదిల్-ఇ-ఫజిల్, కామిల్-ఇ-కామిల్, యునానీ వైద్యం మొదలైన ప్రాచ్య విద్యలు ప్రవేశపెట్టే కళాశాలగా ఆంధ్ర విశ్వ విద్యాలయ యాజమాన్యాన పనిచేస్తున్నది ఇది గాక ఒక ఓరియంటల్ హైస్కూలు కూడా ఒకటి వున్నది. దీనికి ఆంధ్ర ప్రభుత్వ విద్యాశాఖ వారి అధికార పరిగణన క్రింద పుస్తది ఈ ఉన్నత పాఠశాలలో కృతోద్యులయిన విద్యార్థులు కళాశాలల్లో చేరి విద్యాభ్యాసం చేయడమ్ము ఉర్దూ టీచర్స్ ట్రెయినింగ్ పాఠశాల ఒకటి తుంది దీనికి అనుబంధంగా ఒక ప్రాథమిక పాఠశాల వుంది కెపెండరీ ట్రెయినింగ్ పాఠశాలలో 80 మంది విద్యార్థులు వున్నారు హైస్కూలు తరగతులలో 150 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు

1947 నుంచి ఉన్నతపాఠశాల ఫస్ట్ గ్రేడ్ కళాశాల స్థాయిన పని చేస్తున్నది కర్నూలు పట్టణానికే గాక జిల్లా మొత్తానికి చెందిన అనేకమంది ముస్లిం ముస్లిమేతర విద్యార్థులు ఈ కళాశాలలో విద్య నభ్యసిస్తున్నారు దీనిలో ప్రస్తుతం మొత్తం 1900 మంది పైగా విద్యార్థులు వున్నారు; వీరిలో 1100 మంది పైగా ముస్లిమేతరులే ఇంటర్మీడియేట్ డిగ్రీ తరగతులలో వీరు వివిధ శాస్త్రాలలోనూ, కళావిషయాలలోనూ విద్యాభ్యాసం చేసే సౌకర్యాలు వున్నవి బి కాం డిగ్రీ కోర్సును కూడా ప్రవేశపెట్టారు

ఈ సంస్థ ప్రారంభమై 60 సంవత్సరాలు నిండినవి కాబట్టి, కళాశాల నిర్వాహక సంఘంవారు డిసెంబరు 24 నుండి 31 వరకూ పెద్ద ఎత్తున వజ్రోత్సవం జరపడానికి సంకల్పించారు. ఈ సందర్భంలో కొన్ని అఖిలభారత సభలు, సమావేశాలు కూడా జరగబోతున్నవి వీటిలో ఒకటి అఖిలభారతీయ యూనానీ వైద్య సమావేశం ఢిల్లీ, అలిఘర్, బొంబాయి, హైదరాబాదు, మద్రాసు నగరాలనుంచి ప్రముఖులైన మేధావులు దీనికి హాజరవుతారు ఇదే సందర్భంలో ఒక ప్రదర్శనాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్నారు. దీనిలో చారిత్రక, వైజ్ఞానిక, కాస్త్రీయ విద్యావిషయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అనేక మొఘల్ చిత్రాలను, ప్రాచీన భారతీయ ప్రతాలను, దేశపటాలను శిల్పాలను, ప్రాచీన నాణెములను, ప్రదర్శిస్తారు ఈ ప్రదర్శనాన్ని జయప్రదం చేయవలసిందని హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు మన్యాజీయం అధికారులను ఆదేశించారు. యూనివర్శిటీ చరిత్రకు ఆంధ్ర చరిత్రకు సంబంధించిన అనేక ప్రముఖ ఘట్టాలకు ప్రత్యేక సమావేశాల ద్వారా కళాఖండాల

ఆంధ్ర సంస్కృతి మహాసభలు

ఆహ్వానసంఘం ఏర్పాటు

రాజమండ్రి, డిసెంబరు 20: ఆంధ్ర సంస్కృతి ద్వితీయ మహాసభలు రాజమండ్రిలో జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లకు నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీయుతులు కరిపిపాటి రాజారావు, అంకరాజు శంకరరావు, బాలాజీదాస్, శ్రీపాద పట్టాభిరామయ్య, ఆంజనేయులు లగారలు మాట్లాడారు ఆహ్వానసంఘం నిర్మాణం: అధ్యక్షులు — పురాణాల సంఘం అధ్యక్షులు శ్రీపాకల వీరభద్రరావు, ఉపాధ్యక్షులు-శ్రీయుతులు నిడదవోలు సత్యనారాయణం, కాకి గోపాలరావు, కందుకూరి పార్థసారథి, జాగరపల్లి శేషగిరి రావుగారలు, కార్యదర్శి - డాక్టర్ కరిపిపాటి రాజారావు, సహాయ కార్యదర్శులు-శ్రీయుతులు పైడి వెంకటరావు, అయ్యగారి చిరంజీవి, శ్రీమతి డి సత్యవతి, ప్రచారశాఖ కార్యదర్శి - శ్రీ దంటు కృష్ణమూర్తి, కోశాధికారి- శ్రీ అంకరాజు శంకరరావు, కార్యాలయ కార్యదర్శి-శ్రీయుతులు రెడ్డి వెంకటరావు మరి కొందరు కార్యవర్గ సభ్యులు

తైలపారిశ్రామికుల సౌకర్యాలు

సాతపట్టణం కాలూకా సంఘం విజ్ఞప్తి

సాతపట్టణం, డిసెంబరు 20: గానుగ నూనె పరిశ్రమ కుటీర పరిశ్రమ కనుక ఈ పరిశ్రమలో పనిచేసేవారిపై వృత్తి పన్ను మినహాయించబడుతుందని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 16 వ తేదీన జరిగిన సమావేశంలో సాతపట్టణం తాలూకా తైలపారిశ్రామిక సంఘ కార్యవర్గం తీర్మానించారు కేవలం ఎడ్లసహాయంతో నిర్వహించే పరిశ్రమను ప్రమాదభరితమైన వృత్తులనుంచి తొలగించి, అందుకు బదులు పన్నును రద్దుచేయమని మరొక తీర్మానంలో అభ్యర్థించారు తైలపరిశ్రమలో ఎక్కువగా నిమగ్నులై ఉన్న తెలికవారి పిల్లలకు ఉచిత విద్యాబోధన సౌకర్యాలు ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతూ మరొక తీర్మానం చేశారు

ద్వారా ప్రదర్శనంలో స్థానమిస్తారు ఆలిఘర్ విశ్వవిద్యాలయ అధ్యక్షులు డాక్టర్ సయద్నా తాహిర్ సయఫుద్దీన్ ప్రదర్శనకు 24 వ తేదీ మధ్యాహ్నం ప్రారంభోత్సవం జరుపుతారు విదు కర్నూలుకు 24-వ తేదీన వచ్చి వజ్రోత్సవ కార్యక్రమాలకు ఉపక్రమిస్తారు.

వరి పంట

9 వేల ఎకరాల్లో అదనపు సాగు

కర్నూలు, డిసెంబరు 21 ఆంధ్ర రాష్ట్రంలో 25-9 55 వరకు, వరిపంట వేయబడిన విస్తీర్ణం 33,69,000 ఎకరాలు క్రితం సంవత్సరం సరిగా అదే తేదీనాటికి 33,60,000 ఎకరాలలో అ పంట వేయబడింది ఈ సంవత్సరం పంట విస్తీర్ణం పెరగడానికి ముఖ్యకారణం కాలమాన పరిస్థితులు బాగా ఉండడమేనని తెలుస్తున్నది శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు,అనంతపురం జిల్లాలలో, వరిపంట విస్తీర్ణం పెరిగింది. చిత్తూరు జిల్లాలో మాత్రం నిరుడెంతో, యీ యేడుగూడా అంతే ఉన్నది తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కడప జిల్లాలలో తగ్గింది వర్షాలు సరిగా లేక పోవడం, బాట్లతెరుణంలో, జలాధారాలలో తగినంత నీరులేక పోవడం కారణము

మొత్తం మీద అన్ని జిల్లాల్లో, యిప్పుడు నిలువ మీద ఉన్న పంట బాగానే ఉన్నది దిగుబడి మామూలుగా ఉంటుంది

రాజభవనం వార్తలు

కర్నూలు, డిసెంబర్ 21: గవర్నరు శ్రీమతి పద్మజ నిన్న డా॥ ఎ లక్ష్మీపతి, అధికారభాషాసంఘ కార్యదర్శి శ్రీ ఎస్ జ భాక్కగారు సందర్శించారు

సోషలిస్టుల శిక్షణశిబిరం

మద్రాసు, డిసెంబరు 20: డాక్టరు రామమనోహర్ లోహియా కొత్తగా యేర్పాటు చేసిన సోషలిస్టుపార్టీలో పనిచేసే సభ్యులకు శిక్షణ ఇచ్చే శిబిరం ఫిబ్రవరి మొదటి తేదీనుంచి పెలరోజులు మద్రాసులో జరుగుతుంది పార్టీ దక్షిణ ప్రాంతీయశాఖ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు శ్రీ ఎస్ ఎస్. అప్పారావు, స్నేహలతా రెడ్డిగారలు సహాయ కార్యదర్శులు సన్నాహాల సంఘాన్ని ఏర్పాటు చేశారు ఆ పెలరోజులు డాక్టరు లోహియా శిబిరంలో ఉండి తగు సలహా విస్తారక తెలుస్తున్నది

హైదరాబాదులో సోషలిస్టు మహాసభ

1500 ప్రతినిధులు వచ్చే సూచన

హైదరాబాదు, డిసెం 21' వచ్చే వారం యిక్కడ ప్రారంభమయ్యే అఖిలభారత సోషలిస్టుపార్టీ మహాసభకు, దేశం నలుమూలలనుంచి, 1500 మంది ప్రతినిధులు రాగలరని తెలుస్తున్నది

ప్రజాసోషలిస్టుపార్టీనుంచి విడిపడిన తర్వాత జరిగే ప్రథమ సోషలిస్టుపార్టీ మహాసభ యిది పార్టీ నియమావళి వగైరా, ఈ మహాసభలో రూపొందుతాయి

మహాసభ డా॥ రామమనోహర లోహియా అస్వస్థతవల్ల డిసెంబరు 28-వ ప్రారంభమై, జనవరి 8-వ తేదీ వరకూ జరుగుతుంది.

నగర మధ్యంలోవున్న బద్రూకా వాణిజ్యశాలల ఆవరణలో ఈ మహాసభ జరుపుటకు కావలసిన యేర్పాట్లు చేస్తున్నారు

డా॥ లోహియా, పలువురు సోషలిస్టు అగ్రనాయకులు అస్వస్థతవల్ల నియమావళి, కార్యక్రమం, విధానం వగైరాలు తయారుచేయడంలో నిమగ్నులైనారు

రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లు

కాకినాడ జనవరి సమావేశంలో చర్చ

కర్నూలు, డిసెంబరు 21 జనవరి 28 వ ప్రారంభమయ్యే ఆంధ్ర కాంగ్రెస సభ సమావేశంలో, రాష్ట్రాల పునర్నిర్మాణానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వపు ముసాయిదాబిల్లు చర్చకు రావచ్చునని తెలుస్తున్నది

పత్రికా రచయితల బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 21: పత్రికా రచయితల ఉద్యోగ స్థితిగతులకు సంబంధించినబిల్లును, రాష్ట్రపతి ఆమోదించారు

1955 లో పార్లమెంటు చేసిన 47వ చట్టంగా, యిదాళ్ళ, యిది గెజెట్ లో ప్రకటించబడుతున్నది. వెంటనే యిది అమలులోకి వస్తుంది

మచిలీపట్నం మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు, నిర్ణయించిన ఫారములో సీల్డు టెండర్లను, 5-1-1956 తేదీ మ 8 గంటలవరకు కమీషనర్, తమ ఆఫీసులో తీసుకొనెదరు అదేరోజున మ 3-30 కి తెరవబడును ఆలస్యంగా చేరిన టెండర్లను నిరాకరించెదరు

పని పేరు.	పని మొత్తం విలువ.	ధరావతు
1 కాన్‌క్రీట్ పేవ్‌మెంట్ రోడ్ నుండి తూర్పు వల్లి రోడ్ జంక్షన్ వరకూ జిల్లాకోర్టు రోడ్డుకు, 80/100 మాక్సఫాల్ట్ (Maxphalt) బిటి నీలు కోట్	రు 1030	రు 52
2 మచిలీపట్నం మునిసిపాలిటీ మున్సిపల్ హైస్కూల ఉన్నతపాఠశాలకు ఫర్నిచర్ సప్లయ్.	రు. 1030	రు. 52
3 రహదారిపంగాకాకు అడవుపుబ్బాల్ కట్టుట	రు. 11730	రు. 586

ఎట్టి కారణములు తెలుపకయే ఏ ఒక టెండరును, లేదా అన్ని టెండర్లను ఆమోదించటానికి, లేక నిరాకరించటానికి కాన్సిల్ కి తగినఅధికారమున్నది

కంట్రాక్టులకు సంబంధించిన ఎస్ డి ఎస్ కి ఇతర జాబ్స్ మెంట్లకు ఆఫీసు పనివేళలు రోజులలో మున్సిపల్ ఇంజనీర్ ఆఫీసులో చూచుకోవచ్చును.

షెడ్యూల్ లో చేర్చిన ప్రతిపనికి కచ్చితమైన టెండరు ప్రతి టెండరు దాతు పేర్కొనాలి

టెండరు జాబ్స్ మెంట్లు కాపీలు, ఇతర వివరాలు, ప్రతిపనికి రు 3-0-0 చెల్లించిన, మున్సిపల్ ఇంజనీర్ ఆఫీసులో లభించును

కె రామారావు, కమీషనర్, 19-12-1955.

శుక్రవారం 23-12-55నొప్పిడుదల

సెలెక్ట్ (మద్రాసు)లో,

హిందువులలోని ఒక తెగవారి ఆదాడి దేవత భామాదేవి పూర్తికథగూడంది

భాగ్యోదయ పిక్చర్సువారి

"నవ-రాత్రి"

కాగణం: నిరూపరాయ్, మనహర్ దేశాయ్, ప్పారు, లలితాపవార్

దర్శకత్వం: రామన్ బి దేశాయ్

సంగీతం: చిత్రగుప్త్

రోజు మూడు ఆటలు మ 3, సా 6-15, రా 9 30 గంటలకు

హేమలతా పిక్చర్సువారి విడుదల

23—12—55 న గొప్ప విడుదల

మద్రాసు అశోక్‌లో - శ్రీ వెంకటేశ్వర కాసుక

రోజుకు మూడు ఆటలు మ 8-15, సా. 6-30, రా 9-30

అమాయక దక్షబుద్ధివారి "దాగ్" & "పతితా" లకు తీసిపోదని పత్రికల, ప్రేక్షకుల ప్రశంస! ప్రేక్షకుడు పరిమితి ఏమీ ఉండదు అది శాశ్వతమైనది. అంతులేనిది!

★ సీమ ★

కాగణం నూతన్, బాల్ రాజ్ పహ్మీ, సుందర్, సుభాషిణి సంగీతం శంకర్ & జైకిషన్

రోజు ఉ 9-30 – 11-30 మధ్యాహ్న, ఆట వేళలో రు 2-8-0& 1-14-0 టిక్కెట్లు ముందు గాలభించును

23-12 55 న క్రిందచోట్లకూడా ప్రారంభం మెజెస్టిక్ - బెంగుళూర్ సిటీ, రంజన్ - మైసూర్

రోజూ మూడు ఆటలు * ఇప్పుడు. 8 వ వారం - జమ్‌కూడ్ హైదరాబాద్, 2 వ వారం-అజంత . సికింద్రాబాద్

కాబోయే చిత్రం శేషమహల్-విజయవాడ; సెంట్రల్-మంగళగిరి

జ ఎఫ్ డి వారి విడుదల

జిందా తిలిస్ మాత్

(ZINDA TILISMATH)

తలనొప్పి, పంటినొప్పి, వగ్గు, జలుబు, పక్షవాతము, పలిజ్వరము, కలరా, కడుపునొప్పులు మొదలగు అన్ని విధములైన కఠిన సంబంధ వ్యాధులకు దివ్యమైన ఔషధము

ఒక సీసా విశ్వాసం వున్నదంటే ఒక డాక్టరు విశ్వాసం వున్నట్లే

అన్నిచోట్ల దొరకును : లేకా మూడు ప్రాయంతి.

KARKHANA ZINDA TILISMATH,

P O Zinda Tilismath, Hyderabad-Dn.

లోగో No 5574 (A A) కంగ్రా 'TILISMATH'

ఢిల్లీ, ఇండియన్ ఇండస్ట్రీస్ ఫేర్‌లోని మా కౌం డి/88 స్థానంలో విక్రయించబడి

Printed and Published for Nageswara Rao Estates Ltd, by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras 1. Editor S. Sambha Prasad.